నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
ఆదివారం 08, మార్చి 2026
16 పేజీలు



## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం



16లో

ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక అమలు : కలెక్టర్ అనురాగ్ జయంతి

# పాస్ పుస్తకాలు వస్తాలేవ్...!

## ఇదేం భూభారతి..



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమం కింద రైతులకు భూమి హక్కులను సులభంగా నిర్ధారించి, పట్టాదారి పాస్ పుస్తకాలను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, జిల్లా వ్యాప్తంగా నెలలు గడుస్తున్నా వేలాది మంది రైతుల చేతికి పట్టా దారిపాస్ పుస్తకాలు చేరకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భూమి ఉన్నా ఆధారం లేక రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

- రైతుల చేతికి చేరని పట్టాదారు పాస్ పుస్తకాలు!
- నెలలు గడిచినా పుస్తకాలు రావు..
- తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు
- పాస్ పుస్తకం లేక రుణాలు నిలిపివేసిన బ్యాంకులు
- భూమి ఉన్నా రైతు చేతిలో ఆధారం లేదు!
- గత ఏడాది జులై నుంచి నిలిచిపోయిన జారీ ప్రక్రియ..
- స్పష్టత ఇవ్వని అధికార యంత్రాంగం

2లో

### మతసామరస్యానికి ప్రతీక

## సాగరమాత మహోత్సవాలు

తెలుగు రాష్ట్రాల నుండి రానున్న భక్తులు

కులమతాలకు అతీతంగా సాగరమాత దీవెనలు పొందాలి

సాగరమాత పుణ్యక్షేత్ర గురుశ్రీ పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్



2లో

నాగార్జునసాగర్ ప్రభాతవార్త : నాగార్జునసాగర దక్షిణ విజయపురి లోని సాగరమాత (మేరీమాత) ఆలయం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈఆలయానికి క్రైస్తవులతో పాటుగా ఇతరులు సైతం ఇక్కడి రావడం విశేషం. ప్రతీ ఏడాది మార్చిలో సాగరమాత మహోత్సవాలు నిర్వహిస్తారు.



2లో

### ప్రజా పాలనలో

## ప్రగతి ప్రణాళిక

అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలి

జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త : శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు.

### సబ్ ట్రెజరీలో లంచాల

## దందా..?

సీనియర్ అసిస్టెంట్‌పై తీవ్ర ఆరోపణలు

బిల్లులు మంజూరు చేయాలంటే లంచం తప్పదా..?

బిల్లులు మంజూరుకు రూ.10 వేల డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు

ఫోన్ పే ద్వారా డబ్బులు బదిలీ చేయించినట్లు ఆరోపణలు



2లో

మోత్కూర్, ప్రభాతవార్త; మోత్కూర్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఎం.డి. ఖదీర్‌పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. బిల్లులు మంజూరు చేయాలంటే లంచం ఇవ్వాల్సిందేనని బాధితులు ఆరోపిస్తున్నారు. మండల పంచా యతి అధికారి పి. జనార్దన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు సాక్షాలతో ఫిర్యాదు చేయగా, ఈ విషయాన్ని శనివారం ఆయన విలేకరులకు వెల్లడించారు.

# ఇదేం భూభారతి..

### రైతుల చేతికి చేరని పట్టాదారు పాస్ పుస్తకాలు!

### నెలలు గడిచినా పుస్తకాలు రావు..

### తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు

### పాస్ పుస్తకం లేక రుణాలు నిలిపివేసిన బ్యాంకులు

### భూమి ఉన్నా రైతు చేతిలో ఆధారం లేదు!

### గత ఏడాది జులై నుంచి నిలిచిపోయిన జారీ ప్రక్రియ..

### స్పష్టత ఇవ్వని అధికార యంత్రాంగం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి కార్యక్రమం కింద రైతులకు భూమి హక్కులను సులభంగా నిర్ధారించి, పట్టాదారి పాస్ పుస్తకాలను జారీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, జిల్లా వ్యాప్తంగా నెలలు గడుస్తున్నా వేలాది మంది రైతుల చేతికి పట్టా దారిపాస్ పుస్తకాలు చేరకపోవడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భూమి ఉన్నా ఆధారం లేక రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.

### జులై నుంచి నిలిచిపోయిన పాస్ పుస్తకాల జారీ...

జిల్లాలో గత ఏడాది జులై నెల నుంచి కొత్త పట్టాదారి పాస్ పుస్తకాల జారీ ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయినట్లు సమాచారం. భూమి కొనుగోలు, వారసత్వ మార్పిడి, విభజన, దానపత్రం వంటి ప్రక్రియలు పూర్తి చేసుకున్న రైతులు రెవెన్యూ కార్యాలయాల్లో నమోదు చేసినప్పటికీ, వారికి కొత్త పాస్ పుస్తకాలు జారీ కాలేదు. జిల్లాలో సుమారు వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని రెవెన్యూ వర్గాలు అంగీకరిస్తున్నప్పటికీ, సమస్య పరిష్కారంపై స్పష్టత ఇవ్వడంలో విఫలమవుతున్నాయి.

### తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు...

పాస్ పుస్తకాలు అందక రైతులు తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నారు. ప్రతి సారి సర్వర్ సమస్య ఉందని,పై అధికారుల నుంచి ఆదేశాలు రావాలని,కొత్త మార్గదర్శకాలు వస్తాయఅనే సమాధానాలే వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు 10 నుంచి 15 సార్లు కార్యాలయానికి వెళ్లినా ఫలితం లేకపోవడంతో నిరాశ చెందుతున్నారు. ఇది ఇలా ఉండగా గత పది నెలలుగా పాస్ పుస్తకాల గారికి నోచుకోకుండా పోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల ,మోత్కూరు, ఆత్మకూరు, మోటకొండూర్ మోట కొండూరు, పోచంపల్లి ,బీబీనగర్, రాజాపేట, తుర్కపల్లి ,ఆలేరు, యాదగిరిగుట్ట, అడ్డగూడూరు, బొమ్మల రామారం తదితర మండలాల్లోని అనేకమంది రైతులు నిత్యం పట్టాదారి పాస్ పుస్తకాల కోసం రెవిన్యూ కార్యాలయాలా చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారు.

### బ్యాంకులు రుణాలు నిరాకరిస్తున్న దుస్థితి....

పట్టాదారి పాస్ పుస్తకం లేకపోవడంతో రైతులకు బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. భూమి తమ పేరున ఉన్నప్పటికీ, పాస్ పుస్తకం లేకపోవడంతో రైతులు రుణాల కోసం అర్హత సాధించలేకపోతున్నారు. దీంతో పంటల సాగు కోసం రైతులు అధిక వడ్డీకి ప్రైవేట్ అప్పులు తీసుకోవాల్సి వస్తోంది. ఇది రైతులను ఆర్థికంగా మరింత ఇబ్బందులకు గురిచేస్తోంది.

### రైతు సంక్షేమ పథకాలకూ అడ్డంకి...

పాస్ పుస్తకం లేక రైతులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి కూడా వంచితులవుతున్నారు. రైతు భీమా, పంట రుణ మాఫీ, సబ్సిడీ పథకాలు, భూసంబంధిత పరిహారం వంటి ప్రయోజనాలు పొందడంలో సమస్యలు ఎదురవుతున్నాయి.

### సాంకేతిక సమస్యల పేరుతో ఆలస్యం?...

రెవెన్యూ వర్గాల సమాచారం ప్రకారం, భూభారతి పోర్టల్‌లో సాంకేతిక సమస్యలు, డేటా ధృవీకరణ ప్రక్రియలో ఆలస్యం, సర్వర్ లోపాలు వంటి కారణాలతో పాస్ పుస్తకాల జారీ నిలిచిపోయిందని తెలుస్తోంది. అయితే ఈ సమస్య ఎప్పుడు పరిష్కారం అవుతుందనే విషయంపై అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదు.

### రైతుల్లో పెరుగుతున్న ఆగ్రహం

భూమి మా పేరున ఉన్నా, ప్రభుత్వ పత్రం లేకపోవడంతో ఎవరూ నమ్మడం లేదు. బ్యాంకులు కూడా రుణం ఇవ్వడం లేదు. అధికారులు కార్యాలయానికి రావాలని చెబుతున్నారు, కానీ సమస్య పరిష్కారం కావడం లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో వేలాది మంది రైతులు పట్టాదారి పాస్ పుస్తకాల కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, రైతులకు పాస్ పుస్తకాలు జారీ చేయాలని కోరుతున్నారు.

### త్వరిత పరిష్కారం లేకపోతే ఆందోళన హెచ్చరిక...

సమస్యను వెంటనే పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని రైతు సంఘాలు హెచ్చరిస్తున్నాయి. రైతుల భూమి హక్కులకు సంబంధించిన కీలకమైన పట్టాదారి పాస్ పుస్తకాల జారీ ఆలస్యం కొనసాగితే ఇది పెద్ద ఉద్యమానికి దారితీసే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి రైతులకు న్యాయం చేస్తుందా.. లేక రైతుల నిరీక్షణ ఇంకా కొనసాగుతుందా అన్నది వేచి చూడాల్సిందే.

## ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళిక

### అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలి

### జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త :** శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పై నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశంల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అలాగే అర్హలైన లబ్ధిదారులకు పథకాలు అందించాల్సిన అవసరం ఉంది రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పేరుమీద ముఖ్యమైన 10 అంశాల వారిగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని, పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైల్ పరిష్కారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా పెండింగ్ ఫైల్లను సైతం పరిష్కరించాలన్నారు. 2028 జూన్ నాటికి ఎస్ఎల్ బిసీ ద్వారా సాగునీటి అందిస్తామని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు అందించే ప్రధాన కాలువల ఎత్తు 436 స్థాయి ఉండేలా చర్యలు తీసుకుంటామని, మూసిని ప్రక్షాళన చేసి తీరుతామని, జిల్లా కలెక్టర్లు నెలలో 15 రోజులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, నిరంతరం తనిఖీలు ,పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాలి, రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, ఇతర కార్యక్రమాలను సవ్యంగా అమలు చేసేలా చూడాలని, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని చెప్పారు

**జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్ సి,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలాన్ని ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పథకాలను పేద ప్రజలకు అందేలా చూడాలని, ప్రభుత్వ ఆదేశాలను ఎవరు ఉల్లంఘించవద్దని, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలుపట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ప్రభుత్వం పేద ప్రజల కోసం రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఇవన్నీ కూడా ప్రజల వద్దకు నేరుగా వెళ్లేలా కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని తెలిపారు.

**రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మొదటి అంశమైన పరిశుభ్రత లో భాగంగా గ్రామపంచాయతీలకు గతంలో ఇచ్చిన ట్రాక్టర్లన్నీ సద్వినియోగం అయ్యేలా వినియోగంలోకి తీసుకురావాలని, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా జిల్లా కలెక్టర్లు, ర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

**ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ**

ప్రజాప్రతినిధులు ,అధికారుల సమన్వయంతోనే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతమవుతుందని, ప్రతి గ్రామంలో ప్రభుత్వం అమలు చేయనున్న పది అంశాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లేలా చూడాలని, ప్రభుత్వ పథకాలన్నీ పేదలకు అందేలా చూడాలని ,గ్రామాలలో లో వోల్టేజ్ సమస్య ,తాగునీటి సమస్య రాకుండా చూడాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఎల్ వన్, ఎల్ టు, సమస్యలను పరిష్కరించాలని ,మిషన్ భగీరథ కింద అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ఎమ్మెల్సీ నెల్లికంట సత్యం, శంకర్ నాయక్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నల్గొండ మేయర్ చైతన్య బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి, జూన్ 12 వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఆదేశించడం జరిగిందని, ఇందులో భాగంగా 5 స్థాయిలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామ, మండల, నియోజ కవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అంతే కాకుండా 10 ప్రధాన అంశాలపై కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సూర్యా పేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నల్గొండ ఎస్ పి శరత్చంద్ర పవార్ లు మాట్లాడారు . ఈ సమావేశానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలో అదనపు కలెక్ట ర్లు, అన్ని జిల్లాల అధికారులు, తదితరులు హాజరయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరైన వారందరి చేత ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రతిజ్ఞ చేయించారు.

### మతసామరస్యానికి ప్రతీక

# సాగరమాత మహోత్సవాలు

### తెలుగు రాష్ట్రాల నుండి రానున్న భక్తులు

### కులమతాలకు అతీతంగా సాగరమాత దీవెనలు పొందాలి

### సాగరమాత పుణ్యక్షేత్ర గురుశ్రీ పామిశెట్టి జోసెఫ్ బాలసాగర్

మొదటిపేజీ తరువాయి

ఈ మహోత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు వారిగా వచ్చి ఇక్కడ జరిగే ప్రత్యేక పూజలలో పాల్గొంటారు.ఏ క్రైస్తవ దేవాలయలో లేని విధంగా సాగరమాత ఆల యంలో కొబ్బరికాయలు కొట్ట డం, మొక్కుబదులుగా తలనీలాలు సమర్పించే పూజా విధానం ఇక్కడ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. దేశంలో వివిధ ప్రాంతాల ప్రజలు అనుగునంగా మేరీ మాత పేర్లతో పిలు తమిళనాడులో వేలంగిని మాతగాను, నాగార్జున సాగర్ వద్ద ఉన్న సాగర మాత గా భక్తులు ఆరాదిస్తున్నారు.ప్రశాంతమైన కృష్ణానది తీరాన విజయపురి సౌత్లో 1977వ సంవ త్సరంలో సాగరమాత పుణ్యక్షేత్రం వెలసింది.ఇప్పటి నుండి ఇప్పటి వరకు భక్తులు భారీగా వచ్చి తమమ క్కుబడులను చెల్లించుకుంటు తమ కోరిన కోరికలు తీర్చే దైవంగా ఆదిస్తున్నారు.ప్రతీ ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి మేరీమాతను దర్శించుకుంటారు. సాగరమాత ఆలయంలో ప్రవేశించిన భక్తులకు ఒక్క గొప్ప ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుందని భక్తుల నమ్మకం. ఫిబ్రవరి 28 న సాగరమాత ప తాకాని ష్కరణతో పండుగ కార్య క్రమములు ప్రారంభమోతాయి. మార్చ్7,8,9వ తేదీల లో జరిగే ప్రార్థన లకు భక్తులు అధిసంఖ్యలో హాజరౌతారు,చివరి రోజు కార్యక్రమంలో గుంటూరు పీఠాధిపతులు భాగ్యయ్య పాల్గొననున్నారు, ముమ్మరంగా తిరునాళ్ళ ఏర్పాట్లు, మూడు రోజుల పాటు జరిగే సాగర మాత ఉత్సవాలకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి సచ్చే భక్తులకు అన్ని సౌకర్యా లను కల్పించేందుకు పనులు ముమ్మరంగా జర్గుతున్నాయని సాగరమాత విచారణ గురువులు పాలిశెట్టి జోషప్ బాల సాగర్ తెలిపారు. ఈమహో త్సవాలకు వచ్చే భక్తులకు త్రాగునీరు,వైద్య సదుపాయాలు, ఆలయ ప్రాగ ణ్యంలో భక్తులకోసం ప్రత్యేక మైన టెంట్ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గుంటూరు నుండి మాచర్ల నుండి సాగరమాత దేవాలయం వరరకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పింస్తున్నట్లు తెలిపారు. సాగరమాత ఆలయం మొత్తం వివిధ రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాలు చేస్తున్నారు.

# సబ్ ట్రెజరీలో లంచాల దందా?

### సీనియర్ అసిస్టెంట్‌పై తీవ్ర ఆరోపణలు

### బిల్లులు మంజూరు చేయాలంటే లంచం తప్పదా..?

### బిల్లులు మంజూరుకు రూ.10 వేల డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు.

### ఫోన్ పే ద్వారా డబ్బులు బదిలీ చేయించినట్లు ఆరోపణలు.

**మోత్కూర్, మార్చి 07 ప్రభాతవార్త;** మోత్కూర్ సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ఎం.డి. ఖదీర్‌పై తీవ్రమైన అవినీతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. బిల్లులు మంజూరు చేయాలంటే లంచం ఇవ్వాల్సిందేనని బాధితులు ఆరోపిస్తున్నారు. మండల పంచాయతి అధికారి పి. జనార్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు సాక్షాలతో ఫిర్యాదు చేయగా, ఈ విషయాన్ని శనివారం ఆయన విలేకరులకు వెల్లడించారు. తాను తెలిపిన వివరాల ప్రకారం, 07022024 నుంచి 15032024 వరకు 38 రోజుల బకాయిలకు సంబంధించిన రూ.1,09,384 బిల్లును మంజూరు చేయడానికి 05022026న సబ్ ట్రెజరీ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ ఎం.డి. ఖదీర్ రూ.10,000 లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపించారు. చివరికి రూ.5,000కు ఒప్పందం కుదిరి, సహోద్యోగి ఖాతాకు ఫోన్ పే ద్వారా(ఐడి నెం.టి 826025113923054481368З)ఆ మొత్తాన్ని బదిలీ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇంతటితో ఆగకుండా, ఫిబ్రవరి నెల వేతనం రూ.88,679 మంజూరు చేయడానికి ఐటీ సమస్యను సాకుగా చూపుతూ మరో రూ.5,000ను ఫోన్ పే ద్వారా(ఐడి నెంబర్ టి 26022711533015О8629092)తన వ్యక్తిగత ఖాతాకు బదిలీ చేయించుకున్న తర్వాతే బిల్లును ఆన్‌లైన్ చేసి టోకెన్ జారీ చేసినట్లు ఆరోపించారు.మండల ప్రజా పరిషత్ గుండాలలోని మరొక ఉద్యోగి నుంచి కూడా లబ్ధి కల్పిస్తానని చెప్పి ఫోన్ పే ద్వారా(ఐడి నెంబర్ టి82602271152485479206148) రూ.5,000 వసూలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. తాను 05022026న కార్యాలయానికి వెళ్లిన సమయంలో కూడా అవమానకరంగా మాట్లాడినట్లు బాధితుడు తెలిపారు. మీరు ఇచ్చే రూ.10,000, రూ.5,000 నాకు ఒక్క పూట భోజనానికీ సరిపోవు అంటూ తనను అవమానించినట్లు ఆరోపించారు. గుండాల, మోత్కూర్, అడ్డగూడూరు మండలాల్లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు కూడా ఇదే తరహా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంబంధిత అధికారిపై బ్యాంకు ఖాతాల లావాదేవీలను పరిశీలిస్తూ సమగ్ర విచారణ జరిపించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఫిర్యాదులో కోరారు. ప్రభుత్వ కార్యాలయంలో బిల్లులు మంజూరు కావాలంటే లంచం తప్పదా అన్న ప్రశ్న ఇప్పుడు ఉద్యోగుల్లో చర్చనీయాంశంగా మారింది. ఇదే విషయమై సబ్ ట్రెజరీ సీనియర్ అసిస్టెంట్ ఎం.డి. ఖదీర్ ను వివరణ కోరగా నేను ఎవరిని లంచం డిమాండ్ చేయలేదని అన్నారు. ఫోన్ పే ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ చేసిన విషయాన్ని ప్రస్తావిస్తే, ఆ విషయం నాకు తెలవదని నేను చూసుకోలేదని వివరణ ఇచ్చారు.

# పంచలోహ విగ్రహం చోరీ

## ఇద్దరు నిందితులు అరెస్టు

## పంచలోహ విగ్రహం, బైకు స్వాదీనం

**హుజూర్ నగర్ క్రైమ్, గరిడేపల్లి, మార్చి 07 , ప్రభాతవార్త :** చోరీ చేసిన పంచలోహ విగ్రహాన్ని విక్రయించడానికి తరలిస్తున్న వ్యక్తులను గరిడేపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. హుజూర్ నగర్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో సి ఐ చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ ఐ నరేష్ తన సిబ్బందితో గరిడేపల్లి లో పెట్రోలింగ్ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు వెళుతుండగా ఎస్ ఐ నరేష్ కి అనుమానం వచ్చి వారిని ఆపి తనిఖీ చేశారు . వారి వద్ద ఉన్న సంచిని తెరిచి చూడగా అందులో ఆంజనేయ స్వామి పంచలోహ విగ్రహం ఉంది. దీంతో వారిని పోలీసు స్టేషన్ కు తరలించి విచారించారు. మటంపల్లి మండలం బక్కలచ్య తండా, జామ్లు తండా కు చెందిన బాణోతు సైదు, భూక్యా నర్సింహా లు ఈనెల 5 న మండలంలోని హనుమంతులగూడెం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం తాళాలు పగలకొట్టి విగ్రహాన్ని దొంగిలించినట్లు నేరం అంగీకరించారని సి ఐ తెలిపారు . విగ్రహాన్ని మిరియాలగూడ లో విక్రయించటానికి వెలుతున్నట్లు చెప్పారు . అదే రోజు గరిడేపల్లి మండలం



కల్మలచెర్వు గ్రామంలో ని అయ్యప్పస్వామి గుడిలో సౌండ్ ఆంప్లిఫైర్ ను కూడా దొంగలించి దాన్ని రామచంద్రపురం తండాలో విక్రయించినట్లు తెలిపారు. పంచలోహ ఆంజనేయస్వామి విగ్రహంతో పాటు ద్వి చక్రవాహనాన్ని స్వాదీనం చేసుకుని నిందితులను రిమాండుకు తరలించినట్లు సిఐ చెప్పారు . బాణోతు సైదు పై గతంలో హుజూర్ నగర్, మట్టంపల్లి, చింతలపాలెం, కూసుమంచి, మేళ్లచెరువు, పెనుగంచిప్రోలు, గరిడేపల్లి, అనంతగిరి పోలీసు స్టేషన్లు తో పాటు ఏపి లోని కృష్ణా జిల్లా పరిధిలో 18 చోరీ కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు . ఈ సమావేశంలో దుర్గం నాగరాజు, గోలి శంభయ్య సిబ్బంది పాల్గొన్నారు .

# నేరాలు-దారుణాలు

## తాళం వేసిన ఇంట్లో చోరీ

**చింతపల్లి మార్చి 7 ప్రభాత వార్త :**



తాళం వేసిన ఓ ఇంట్లో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఈ ఘటన మండలం పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన ఉత్తం యాదయ్య తన ఇంటికి తాళం వేసి ఉదయం పొలం పనులకు వెళ్లి,మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటికి రాగా, ఇంటి యొక్క తలుపులు పగలగొట్టి ఇంటిలోపల ఉన్న బీరువాను కూడా పగలగొట్టి అందులో ఉన్న తులం బంగారు ఆభరణం,50వేల నగదును ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్టు చింతపల్లి ఎస్ ఐ ముత్యాల రామూర్తి తెలిపారు

# సీడ్ బాల్స్ తయారీ విధానంతో పర్యావరణ పరిరక్షణ

**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:**




తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ సూచనల మేరకు నాగార్జున ప్రభుత్వ కళాశాలలోని ఎకోక్లబ్ మరియు బోటనీ విభాగం సంయుక్తంగా సీడ్ బాల్ తయారీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ , ఎకోక్లబ్ కన్వీనర్ వి. శిరీష, బోటనీ విభాగాధిపతి కే. శివరాణి, సభ్యులు డా. పి. సిద్దేశ్ గౌడ్, డా. డి. కృష్ణ , ఇతర బోధన సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు సీడ్ బాల్స్ తయారీ విధానం మరియు వాటి ప్రాముఖ్యత గురించి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యంగా ఎకోక్లబ్ సభ్యులు తెలిపారు.

# ఎంజీయూ లో హెల్త్ క్యాంప్

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 07**



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం (ఎంజీయూ)లో ఎన్ఎస్ఎస్ మరియు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండలోని ప్రముఖ ఆసుపత్రి రివర్ నీమ్స్ వైద్యులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి బృందం విద్యార్థులు మరియు ఉద్యోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరమణారెడ్డి, లయన్స్ క్లబ్ సభ్యులు మరియు విశ్వవిద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నార్కట్‌పల్లిలో విషాదం : ఉరివేసుకుని విద్యార్థి ఆత్మహత్య

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త మార్చి 07**



మండల పరిధిలోని మాద ఎడవల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామానికి చెందిన సామ తనుష్ రెడ్డి (19) అనే విద్యార్థి తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నాడు. స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సామ వెంకటరెడ్డి కుమారుడైన తనుష్ రెడ్డి, వ్యక్తిగత కారణాలతో మనస్తాపానికి గురయ్యాడు. శనివారం మధ్యాహ్నం సుమారు 3:40 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడాన్ని గమనించి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. కుటుంబ సభ్యులు గమనించేసరికి తనుష్ రెడ్డి విగతజీవిగా కనిపించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడి తండ్రి వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నార్కట్‌పల్లి ఎస్ఐ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి. విష్ణుమూర్తి తెలిపారు.

# దీర్ఘకాల నీటి సమస్యకు చెక్

## సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్.



**దేవరకొండ, మార్చి 07, ప్రభాత వార్త :** దేవరకొండ మండలం కట్ట కొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న వడ్డెర కాలనీలో దీర్ఘకాలంగా ఉన్న నీటి సమస్యను సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ ఆధ్వర్యంలో శనివారం బోర్ మోటర్ బిగించి పరిష్కారం చూపారు. గ్రామంలో ప్రజల సంక్షేమం కోసం పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలని, గ్రామ అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని వడ్డెర కాలనీతో పాటు, పక్కనే ఉన్న పల్లె ప్రకృతి వనంలో ఉన్న మొక్కలకు నీటి కొరతను తీర్చేందుకు చెడిపోయిన బోరుకు కొత్త కరెంటు మోటార్ ను బిగించినట్లు తెలిపారు. వేసవిలో నీటిని చాలా జాగ్రత్తగా వాడుకోవాలని, అనవసరంగా వృధా చెయ్యవద్దని కోరారు.

# సభావత్ బాబు నాయక్‌కు ఘన సన్మానం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 07**



మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం పరిధిలో చదివిన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం దేవులతండాకు చెందిన క్రీడాకారుడు సభావత్ బాబు నాయక్ అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో బంగారు పతకం సాధించి విశేష ప్రతిభ కనబరిచాడు. ఇండోనేషియా దేశంలోని బాలి నగరంలో ఫిబ్రవరి 14 నుంచి 19, 2026 వరకు జరిగిన అంతర్జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించిన బాబు నాయక్ బంగారు పతకాన్ని సాధించాడు. ఈ సందర్భంగా అతనిని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే అంజిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. ఎం రమణారెడ్డి, యూనివర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు, స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుముల సురేష్, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కార్యదర్శి కర్రెం రవి, ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు అఖిల్, డీఎస్పీ అధ్యక్షుడు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# గీతాంజలిలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**కట్టంగూర్, మార్చి 8, ప్రభాతవార్త,** మండల కేంద్రంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రశాంతా వాతావరణంలో పిల్లలే ఉపాధ్యా యులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా మారి తమ విధులను చక్కగా నిర్వర్తించారు. అలాగే విద్యార్థుల లక్ష్యంలో భాగంగా వివిధ హోదాలో నిమగ్నమై చాలా ఆనందంగా స్వాపరి పాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థులు టీచర్లుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులు గా వారి చిరకాల కళలను ఈ విధంగా ఉహించుకొని భవిష్యత్తులో మేము కూడా ఇలాంటి హోదాలలో పని చేయాలనే లక్ష్యంతో భవిష్యత్తులో ఇంకా బాగా ఉన్నత చదువులు చదువుతూ భావితరాలకు ఆదర్శంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉషా ప్రకాషన్, సుప్రభ, నిమ్మనగోటి వెంకటేష్, పర్వీన్, భువనేశ్వరి, ప్రశాంతి, మోనిక, రాధ, నయోమి, రెమ్షా, భార్గవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెడ్ గా హర్షవర్ధన్, ఎంఈఓ గా అభినయ్, ఎమ్మెల్యేగా శివకుమార్, జిల్లా కలెక్టర్ గా ఐతగోని కావ్య శ్రీ వ్యవహరించారు.

# చదువే ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతుంది

## ఇష్టం తో కూడిన విద్యతో బంగారు భవిష్యత్తు

**మునగాల, మార్చి 7, ప్రభాతవార్త :**

చదువే ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపుతుందని, ఇష్టంతో కూడిన విద్యతో బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చు అని భారత రక్షణ శాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్, మరియు (సి ఎస్ బి) ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ ఎం బాలలత అన్నారు, శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో నిర్వహించిన న్యూ ప్రజ్ఞా హై స్కూల్ 35వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ప్రతి విద్యార్థి పాఠశాల దశ నుండి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని, కఠోర శ్రమ, క్రమశిక్షణ, ఏకాగ్రతను అలవర్చుకోవాలన్నారు. ప్రణాళిక బద్ధంగా కష్టపడి విద్యను అభ్యసిస్తే తప్పకుండా విజయం వారిని వరిస్తుందని, చదువుకోవడం ద్వారానే ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారమై ఉన్నత స్థానానికి చేరుతారని తెలిపారు. చదివే మనందరికీ వజ్రాయుధమని అలాంటి చదువుని ఏ విద్యార్థి నిర్లక్ష్యం చేయరాదన్నారు, విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలని తద్వారా సత్ఫలితాలు సాధిస్తారని తెలిపారు, విద్యార్థినీ విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య అందించేందుకు తరగతి గదిలో ఉపాధ్యాయులు, ఇంటివద్ద తల్లిదండ్రులు కృషి చేయాలని తద్వారా విద్యార్థుల మానసిక స్థితిగతుల్లో మంచి పురోగతి ఉంటుందన్నారు, ప్రస్తుత సమాజంలో ఏఐ టెక్నాలజీ విస్తృతంగా ప్రాచుర్యంలో ఉందని






పాఠశాల దశ నుండే విద్యార్థులు సాంకేతికత కలిగిన ఏఐ టెక్నాలజీని అందిపుచ్చుకునేందుకు కష్టపడాలన్నారు, ఒక మారుమూల మునగాల మండల కేంద్రంలో 35 సంవత్సరాల క్రితం కాంసాని కృష్ణమూర్తి న్యూ ప్రజ్ఞ హై స్కూల్ ని తెలుగు మీడియంలో స్థాపించి మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంగ్లీష్ మీడియం గా తీర్చి దిద్ది నాటి నుండి నేటి వరకు 35 సంవత్సరా లుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో వేలాది మంది విద్యార్థినీ విద్యార్థులను ఉద్యోగులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించడం అభినందనీయమని అని అన్నారు. న్యూ ప్రజ్ఞ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ కంసాని కృష్ణమూర్తి పుష్పలత దంపతుల్ని అభినందించారు, ఈ పాఠశాల విద్యార్థులకు భవిష్యత్తులో విద్యా ఉద్యోగ రంగంలో సలహాలు సూచనల కోసం భవిష్యత్తు విద్యా ఉద్యోగ ప్రణాళిక కోసం ఏ అవసరం ఉన్నా తనని సంప్రదించవచ్చని వారి తాను ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కందాల పాపిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న విద్యను సృజనాత్మకతను కళాత్మకతను, వారి నైపుణ్యాన్ని వెన్ను తట్టి ప్రోత్సహిస్తూ 35 సంవత్సరాలుగా అనేక విజయాలను సాధించిన న్యూ ప్రజ్ఞా హై స్కూల్ విజయాల పరంపర ఇదేవిధంగా కొనసాగుతూ పాఠశాల చదువులమ్మ ఒడిలో వేలాదిమంది విద్యార్థులకు నీడనిస్తూ 50 వసంతాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన ఆకాంక్షించారు, ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులు, ప్రజా ప్రతినిధులు మరియు మండల పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించగా, అతిథుల ఉపన్యాసం అనంతరం పాఠశాలలో విద్యనిభ్యసిస్తున్న 550 మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ పాటలకు చేసిన డ్యాన్సులు వివిధ నృత్య శాస్త్రీయ మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో విశ్రాంత డిగ్రీ కళాశాల అధ్యాపకులు పోతుగంటి నాగేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రమేష్ బాబు, న్యూ ప్రజ్ఞ హై స్కూల్ కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి పుష్పలత దంపతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నియామకాలపై విచారణ

**డైరెక్టర్ల సంతకాల ఫోర్జరీతో తప్పుడు తీర్మానం**
**ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని**
**అధికారుల వెల్లడి**

**నడిగూడెం, మార్చి 7, ప్రభాతవార్త**

:మండలంలోని తెల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘంలో నలుగురిని ఉద్యోగులుగా తప్పుడు మార్గంలో నియమించారని మాజీ డైరెక్టర్లు ముగ్గురు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శనివారం మునగాల సహకార బ్యాంక్ మేనేజర్ తోట వెంకటనారాయణ, సొసైటీ ఇన్చార్జి చంద్రకళ విచారణ చేశారు. ముగ్గురు మాజీ డైరెక్టర్లతోపాటు మాజీ చైర్మన్, మాజీ సీఈవో కూడా విచారణకు హాజరయ్యారు. మాజీ సీఈవో హయాంలో ఈ అవకతవకలు చోటు చేసుకున్నట్లు స్పష్టమైంది. డైరెక్టర్ల సంతకాలు ఫోర్జరీ చేసి తీర్మానం రాసి అప్పటి పాలకవర్గ సభ్యులకు తెలియకుండా నలుగురు వ్యక్తులను ఉద్యోగులుగా నియమించి అవకతవకలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు. ఇందుకు బాధ్యులైన వారిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. విచారణకు సంబంధించి నివేదికను సహకార శాఖ ఉన్నత అధికారులకు పంపనున్నట్లు మేనేజర్ వెంకట్ నారాయణ విలేకరులకు తెలిపారు. ప్రస్తుత సీఈఓ ఇటీవల ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా విచారణ చేశారు. కారణాలను తెలుసుకున్నారు. పలు



కోణాలలో విచారణ చేసి పరిస్థితులను అవగతం చేసుకున్నారు. ఆత్మహత్యకు పాల్పడిన సీఈఓ ప్రస్తుతము ఖమ్మం ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత కొంతకాలంగా తెల్లబెల్లి సహకార సంఘంలో చోటు చేసుకున్న అవకతకలు, అక్రమాలపై విమర్శలు, ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అధికారులు తమకు అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఉన్నతాధికారులకు విచారణ నివేదికలు పంపిన తర్వాత వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని విచారణ అధికారులు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**అనంతగిరి మార్చి 07 ప్రభాత వార్త:**



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీడీవో హరి సింగ్ అన్నారు.ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఎంపీడీవో హరి సింగ్ ఎంపీఓ సుస్మ తోపాటు సిబ్బందితో కలిసి చెత్తను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు .ప్రభుత్వ ఉద్యోగులు కార్యాలయాల పరిసరాల్లో పరిశుభ్రతను పాటించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు.ప్లాస్టిక్ వ్యర్థాల వల్లే పారిశుధ్యం లోపించడమే కాకుండా పర్యావరణంపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.ఎక్కడైనా చెత్త కనిపిస్తే దానిని తీసి డస్ట్ బిన్‌లో వేయాలని చెప్పారు. .గ్రామ పంచాయతీల అధ్వర్యంలో నిర్వహిస్తున్న చెత్త సేకరణ వాహనాల్లో వేయాలని కోరారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నకరికంటే నాగేంద్రమ్మ ఎల్లయ్య, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,వార్డు మెంబర్లు,వివోఏలు,ఆశాలు,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విజయాన్ని గ్రామానికి అంకితమిస్తాం

**అనంతగిరి మార్చి 07 ప్రభాత వార్త**



పాలవరం గ్రామంలో అంకుమాంబ జాతర సందర్భంగా గణేష్ యూత్ నిర్వహించిన గ్రామస్థాయి కబడ్డీ క్రీడలో రంగయ్య గూడెం టీమ్ ద్వితీయ బహుమతి పొందారు.ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన క్రీడలో వరుస విజయాలతో ప్రతిభను ఆ టీమ్ కరపరిచారు.తుది దశలో సమయం అనుకూలంగా లేకపోవడంతో చిట్టిల రూపంలో డ్రాలు తీయగా ద్వితీయ స్థానాన్ని రంగయ్య గూడెం దక్కించుకుంది. ఈ విజయాన్ని తమ గ్రామ ప్రజలకు అంకితమిస్తున్నామని గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు మరింత కృషి చేస్తామని ఆ జట్టు కెప్టెన్ షేక్ బషీద్ అన్నారు.ఎంతో చాకచక్యంగా వరుస విజయాలతో పోతున్న జట్టుకు ప్రజాదరణ మెండుగా ఉండడం విశేషం.అనంతరం గణేష్ యూత్ ఆధ్వర్యంలో బహుమతులను అందుకున్నారు.




## మహిళలకు ముగ్గుల పోటీలు



**నడిగూడెం, మార్చి 7, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మండలంలోని తెల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పలువురు మహిళలు పాల్గొని రంగురంగు ల ముగ్గులను వేసి ప్రతిభను చాటుకున్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజినీ, ఉప సర్పంచ్ వీరబాబు, కార్యదర్శి లక్ష్మీ ప్రవల్లిక, లాల్ మహమ్మద్, నాగమణి, మంగ, శైలజ, మాజీ సర్పంచ్ దేవ బత్తిని వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**నడిగూడెం, మార్చి 7, ప్రభాతవార్త**

:మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి నాయకులు పోలంపల్లి రామకోటయ్య మృతి చెందడంతో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, ఆ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. మృతుని పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు పోలంపల్లి వీరబాబు, కూరాకుల కృష్ణమూర్తి, కాసాని శ్రీనివాసరావు, రాజుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## యంత్ర పరికరాల పంపిణీ

**నడిగూడెం, మార్చి 7, ప్రభాత వార్త:**

మండల పరిధిలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను శనివారం మండల వ్యవసాయ శాఖ అధికారి మల్సూర్ పంపిణీ చేశారు. 50 శాతం సబ్సిడీపై ఆరుగురు రైతులకు ట్రాక్టర్ కల్టివేటర్లు అందజేయడం జరిగింది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రేణుక, రైతులు గోపిరెడ్డి కోటిరెడ్డి, జంపాల శ్రీను , కూరాకుల లక్ష్మి, శరగుండ్ల నాగమణి, సైదిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందజే త

**అనంతగిరి మార్చి 07 ప్రభాత వార్త:**



మండల కేంద్రాల్లోని జిల్లా పరిషత్తు పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఎస్సై నవీన్ కుమార్ పరీక్షలకు ఉపయోగపడే ప్యాడ్లలను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడి చదివి అత్యున్నత మార్కులు సాదించుకొని పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరవాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సలీమా,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువులో రాణించాలి పాకాల శ్రీనివాస్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 7:**

విద్యార్థులు బాగా చదువుకుని చదువులో రాణించాలని మాస్టర్ మ్యారేజ్ బ్యూరో అధ్యక్షుడు పాకాల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హాలియా గవర్నమెంట్ ఉన్నత పాఠశాల బొౖడాయి బజార్ ఒకటవ వార్డు గవర్నమెంట్ స్కూల్లో ఫౌండర్ సైదులు మేనేజింగ్ డైరెక్టర్ పాకాల నాగలక్ష్మి ౖ పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాకాల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ 2025 26 ఎస్ఎస్సి బోర్డు ఎగ్జామ్ లో ఫస్ట్ ర్యాంకు సాధించిన వారికి 1016 అందజేయనున్నట్లు



తెలిపారు. కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ చెరుకుపల్లి ముత్యాలు, ఎమ్మార్పీ కమిటీ సభ్యుడు బొల్లెపల్లి కృష్ణంరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు రిటైర్డ్ హెడ్ మాస్టర్ గజ్జల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**త్రిపురారం, మార్చి 7. ప్రభాతవార్త:.**

మండలంలోని చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సుపరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక ఆకర్షనీయ మైనా అలంకరణతో ఉపాధ్యాయులుగా మారి సహ చర విద్యార్థులకు విద్యాబోధన చేయడంతో పాటు చక్కని ప్రతిభ కనబరిచి పలువురిని ఆకట్టుకున్నారు. అదేవిధంగా వివిధ అధికారుల స్థాయిలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం లో పాఠశాల, విద్యాశాఖ నిర్వహణ తదితర బాధ్యతలతో తమ పాత్రలను చక్కగా నైపుణ్యంతో పోషించి పలువురి మన్ననన్ను పొందారు. జిల్లా కలెక్టర్ గా వాంకుడోత్ భవిత, డీఈఓ గా లావుడి కావ్య, ఎంఈఓ గా స్వరూప్ కృష్ణలు తమ ప్రతి పని కనబరిచి పాఠశాల, మధ్యాహ్న భోజన నిర్వహణ తదితర పలు అంశాలలో చక్కని అభి నయంతో ప్రతిభ కనబరిచారు. అనంతరం వివిధ



అంశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహ స్వామి, లక్ష్మీ ౖ, మాలోతు దశరథ నాయక్,శ్రీనివాస్, విజయలక్ష్మి ౖ, నరేందర్, ఝాన్సీ, లలిత,మమత, నీలిమ,తిరుపతమ్మ, విజయలక్ష్మి ౖ, రాము తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**త్రిపురారం, మార్చి 7. ప్రభాతవార్త:.**

ఉన్నత విద్యలే ప్రామాణికంగా అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకొని సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ లింగ వివక్షత లేకుండా సమాజంలో మహిళలకు ఎదురవుతున్న పలు సవాళ్లను ఎదుర్కొని ఆత్మస్థైర్యంతో మహిళలు ముందుకెళ్లాలన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యతనిస్తూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివక్షతపై సంఘటితంగా పోరాడాలన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను



పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ, ఉపాధ్యాయులు రవికుమార్, విష్ణు కుమార్, సైదా నాయక్, మహిళా ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## మహారాజుల సేవా సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాన్లు పంపిణీ

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 7**

నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ.... మేము చదువుకున్న రోజుల్లో ఏలాంటి వసతులు ఉండేటివి కావు ఆ రోజులతో పోలిస్తే ఇప్పుడు మీకు చాలా మంచి అవకాశాలు ఉన్నాయి అబ్దుల్ కలాం చెప్పినట్లుకలలు కనండి ఆ కలలను సాకారంచేసుకోండి భవిష్యత్తు తరాల వారికి ఆదర్శంగా నిలవాలని మీరందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని100!! ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు



తేవాలని కోరారు. ఈ కార్యక్రమములోమహారాజుల సేవా సంఘం సభ్యులు బద్రి, వీరబాబు, నకులరావు, పుల్లారావు, రామదాసు ప్రధానోపాధ్యాయులు అనసూయ మరియు ఉపాధ్యాయులు శ్రీదేవి ,సుధారాణి ,విద్యార్థులు పాల్గొన్నారు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 7:**

మహిళలు ఆర్థికంగా ఎదగాలని హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రరెడ్డి అన్నారు. శనివారం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పారిశుద్ధ సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన



్మానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యతనిస్తూ వారు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని లక్ష ్యంతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. మహిళా లేనిదే సృష్టి లేదని మహిళలే సృష్టికర్తలని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలు ముందంజలో నిలిచి అత్యున్నత పదవులు సాధించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు నకరికంటి అన్నపూర్ణ, చిట్టిపోలు శ్రీదేవి, గౌహర్ జబీన్, చెరుపల్లి ముత్యాలు, టి.ఎం.సి పద్మ, స్వయం సహాయక సంఘాల మహిళలు, రిసోర్స్ పర్సన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**గుర్రంపోడు,మార్చి 7, ప్రభాతవార్త :**

మండలంలోని ఎరడ్లగూడెం గ్రామ శివారులో శనివారం అక్రమంగా తరలిస్తున్న పది క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు. రేషన్ బియ్యం బియ్యం రవాణా చేస్తుండగా గిలీ 05 గిది 8447 నెంబర్ గల ఆటోలో 25 తెల్లటి సంచులలో తరలిస్తున్న 10 క్వింటాళ్ల పి డి ఎస్ బియ్యం స్వాధీనం చేసుకొని కామంచి శివకృష్ణ పై కేసు నమోదు చేసినట్లు




తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**పెద్దవూర, మార్చి 7 ప్రభాతవార్త**



ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో ఉమా దేవి అన్నారు శనివారం మొదటి విడత ఐదు రోజుల వార్డ్ మెంబర్స్ శిక్షణ తరగతుల కార్యక్రమం చివరి రోజు కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమాదేవి హాజరై మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు ముఖ్యపాత్ర వహించాలని తెలిపారు. మౌలిక వసతులు కల్పించడం, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం, ప్రజలకు అందేలా చూడాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకమని, అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి విజయకుమార్, పెద్దవూర సర్పంచ్ వెంకటయ్య, ట్రైనర్స్ ఖాజా నిరంజన్, సైదా నాయక్, రాజశేఖర్, మండల్ ఆఫీస్ సిబ్బంది, మండల పంచాయత్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**పెద్దవూర, మార్చి 7 ప్రభాతవార్త**

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో ఉమా దేవి అన్నారు శనివారం మొదటి విడత ఐదు రోజుల వార్డ్ మెంబర్స్ శిక్షణ తరగతుల కార్యక్రమం చివరి రోజు కార్యక్రమానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉమాదేవి హాజరై మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు ముఖ్యపాత్ర వహించాలని తెలిపారు. మౌలిక వసతులు కల్పించడం, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవడం, ప్రజలకు అందేలా చూడాలని కోరారు. గ్రామ అభివృద్ధిలో వార్డు సభ్యులు కీలకమని, అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి విజయకుమార్, పెద్దవూర సర్పంచ్ వెంకటయ్య, ట్రైనర్స్ ఖాజా నిరంజన్, సైదా నాయక్, రాజశేఖర్, మండల్ ఆఫీస్ సిబ్బంది, మండల పంచాయత్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## స్నేహానికి మరో పేరు ఉత్తమ బలగం



**హాలియా, ప్రభాతవార్త, మార్చి 7:**

హాలియాలోని నిర్మల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శనివారం పరీక్ష సామాగ్రిని బలగం అధ్యక్షుడు గోపిశెట్టి మహేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ బలగం అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థులు ముందు భవిష్యత్తుకు ఇప్పుడు రాయబోతున్న 10వ తరగతి పరీక్షలు కీలకమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తమ బలగం సభ్యులు గౌరవ సలహాదారుడు గుమ్మడవల్లి నాగయ్య, మెండే అనిల్, కుందారపు శంకర్, ఆకుల రాంబాబు, తుమ్మలపల్లి శేఖర్, మేకల పవన్, పోశం నరేందర్, ఒంటెద్దు ఆనంద్ రెడ్డి, గోపిశెట్టి శంకర్ , గురుకుల స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినికేతన్ పాఠశాలలో సైన్స్ ఫెయిర్

**చింతపల్లి, మార్చి7, ప్రభాతవార్త:** చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల వీటినగర్ గ్రామంలోని శాంతినికేతన్ పాఠశాలలో శనివారం ప్రిన్సిపాల్ బొదాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, సర్పంచ్ కాశగోని వెంకటయ్యలు సైన్స్ ఫెయిర్ ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసి తీసుకొచ్చిన వివిధరకాల సైన్స్ ప్రయోగ పరికరాలను పరిశీలించారు. బాల్యదశ నుండి విద్యార్థులు క్రమశిక్షణతో చదివినట్లయితే భవిష్యత్తులో ఎన్నో ర్యాంకులు, విజయాలు సాధించవచ్చునని అన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన




సీనియర్ ఫోటోగ్రాఫర్ సందుపట్ల లక్ష్మణ్ సాగర్ కుమార్తె సందుపట్ల సాన్వి శాంతినికేతన్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతూ ఇటీవల జాతీయ స్థాయిలో వెలువడిన సైనిక స్కూల్ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలలో అద్భుత ప్రతిభకనబరిచి మాథ్స్‌లో 150/150 పొంది జాతీయస్థాయిలో 1393 ర్యాంకు సాధించి సైనిక స్కూల్‌లో సీటు కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా సాన్విను గ్రామ పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించి వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య, శాంతినికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ బొదాస్ శ్రీనివాస్, అంగిరేకుల గోపాల్, తమ్ముడ గోని శంకర్, అంకం శ్రీనివాస్, సందుపట్ల రాజేష్, సందుపట్ల లక్ష్మణ్ సాగర్, వార్డు సభ్యులు జిట్టా జగదీష్, కాశగోనీ యాదగిరి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.




## పరీక్షా ప్యాడ్స్, జామెంట్రీ బాక్సులను పంపిణీ

**యాదగిరిగుట్ట ,మార్చి 7 ప్రభాతవా**



యాదగిరి పల్లి, దాతర్ పల్లి గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 200 మంది విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి శరత్ యామిని సమక్షంలో కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు దార నవీన్ పరీక్షా ప్యాడ్స్, జామెంట్రీ బాక్స్ , పెన్నులను పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థులు మంచిగా చదువుకొని పరీక్షల్లో 100 ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు ,తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకు రావాలన్నారు. .ఈ కార్యక్రమంలో కాటబత్తిని శ్రీనివాస్, వేముల నరసింహ, డంగు నీరజ్ ,భాస్కర్, బబ్బి ,నవీన్ పాల్గొన్నారు

## నూతన భవన నిర్మాణ పనులకు భూమి పూజ

**కొండమల్లేపల్లి, మార్చి7, ప్రభాతవార్త:** ఈ కేశ్యతండా గ్రామపంచాయతీలో నూతన గ్రామపంచాయతీ నిర్మాణం, మహిళా సమైక్య భవనం నిర్మాణపనులకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమాన్ని సర్పంచ్ రామావత్ రాజు నాయక్ పంచాయతీరాజ్ ఏఈ ఇందిరాలాల్ సమక్షంలో నిర్వహించారు. కేశ్య తండా గ్రామపంచాయతీని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామని సర్పంచ్ రాజు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని



ఉద్దేశించి ఏఈ ఇందిరాలాల్ మాట్లాడు తూ సాధ్యమైనంతవరకు తొందరగా నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటయ్య, ఉపసర్పంచ్ పద్మ బిమ్లా ,వార్డు మెంబర్ విజయ, మాజీ వార్డుసభ్యుడు శ్రీను, పకీరనాయక్ బాన్యనాయక్, శంకర్, మేస్త్రీలు నరసింహ, లచ్చు, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న హై కోర్ట్ న్యాయమూర్తి

**యాదగిరిగుట్ట మార్చి 7 (ప్రభాతవార్త ) :**



శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్ల ను దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామి అమ్మ వాళ్లకు ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు వేదమంత్రాలతో ఘనంగా ఆశీర్వచనం నిర్వహించారు. అనంతరం ఆయనకు దేవస్థానం ఈవో భవాని శంకర్ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేస్తూ లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్ర చార్యులు, శ్రీనాథ్ ఆచార్యులు, వజ్రాల లక్ష్మణాచార్యులు, వేద పండితులు, ఆలయ అధికారులు, ఏ ఈ ఓ రఘు, సీతారామచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్లను రెగ్యులరైజ్ చేయండి



**యాదగిరిగుట్ట మార్చి 07 (ప్రభాతవార్త ):** యాదగిరిగుట్ట పట్టణంలోని యాదగిరి పల్లి, బీసీ కాలనీ, ఇందిరా కాలనీ లలో పేదలకు ఇచ్చిన 762 ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందని వాటిని వెంటనే నిషేధిత జాబితా నుంచి తొలగించాలని కోరుతూ శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కు మెమోరాండం అందజేశారు. మీ ధర్నాలు టిఆర్ఎస్ జిల్లా నాయకులు బాపట్ల నరహరి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఆకాశాన్ని అంటే హామీలను ఇచ్చారని, వాటిని ఎన్నికల తరువాత తుంగలో తొక్కిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పేదలకు ఇచ్చిన ఇళ్ళను రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో పది రోజుల్లో నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్లను రెగ్యులర్ చెయ్యక పోతే స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకుల ఇళ్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. పేదలకు ఇచ్చిన ఇళ్లను అవసరాలకు వాడుకోకుండా, వాటి మీద బ్యాంకు లోన్ తీసుకోకుండా ఎందుకు ఉపయోగపడ తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**చింతపల్లి, మార్చి7, ప్రభాతవార్త:** మండలం పరిధిలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల యాదగిరి ఆధ్వర్యంలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా

హర్షిక, ముఖ్యమంత్రిగా ఈశ్వంత్, ఎమ్మెల్యేగా నందగోపాల్, జిల్లా కలెక్టర్‌గా మల్లిఖార్జున్, డిఇఓ నిఖిత, ఎంపీడీఓగా ప్రసన్న, ఎంఈఓగా అమూల్య, గ్రామసర్పంచ్‌గా అక్షయ, ఉపాధ్యాయు

ల ు గ ా



నవ్య, హనిశ్రీ, అవంతిక, సాయిశివుడు, రిత్విక్, వంశీ, యశ్వంత్, అఖిలేశ్, లాస్య, నిత్యశ్రీ, వర్షిణి,

హేమ, ఐశ్వర్య, సిధార్థ, నంద, రుషి కుమార్, లావణ్య వారి యొక్క పాత్రలలో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమరెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి, మంచి విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట్ల యాదగిరి మాట్లాడుతూ మన బాధ్యతలు ఎలా ఉంటాయి, పాఠశాల సందర్శన సమయంలో పాఠశాల పనితీరు ఎలా ఉండాలి అనే అంశాలపై విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా నేర్చుకోవడానికి మంచి సువర్ణ అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్ బాబు, ప్రకాష్, ప్రీ ప్రైమరీ టీచర్ భగవతి, ఆయా అనిత, అంగన్‌వాడీ టిచర్ స్వప్న, సెక్రెటరీ సత్యనారాయణ, కృష్ణయ్య ,గోపాల్‌రెడ్డి, శ్రీను, సతీష్, యాదయ్య, విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

**చింతపల్లి, మార్చి7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుర్మపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅధితిగా గ్రామ సర్పంచ్ కట్ట మహేష్ హాజరై పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, మెటీరియల్‌ను అందజేసి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఎస్ఎస్‌సి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షి ం చారు. ప్రతి సబ్జెక్టులో తెలుసుకోవాల్సిన మెళకువలు, పరీక్షల్లో సులభంగా మార్కులు సాధించే విధానాలను ఉపాధ్యాయులు విద్యార్థుల కు వివరించారు. పాఠశాలలో నేర్చుకున్న విద్య, క్రమశిక్షణ, విలువలను జీవితాంతం పాటిస్తూ ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షి ంచారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక



కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ పాఠశాల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. చివరగా విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు, అతిథులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ ఛైర్మన్ లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు భీష్మాచారి, శ్రీధర్, వెంకటయ్య, శ్రీనివాస్, నారాయణ, సులేమాన్,

## అండర్-14 సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

**రాజాపేట మార్చి 7 ప్రభాతవార్త** దూది వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.జి.ఎఫ్ అండర్-14 బాల బాలికల రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికై ప్రతిభ చాటారు. పాఠశాలకు చెందిన జి స్పందన (9వ తరగతి), భవ్య (9వ తరగతి), యశశ్రీ (8వ తరగతి), వివేక్ (9వ తరగతి), హర్షవర్ధన్ (9వ తరగతి), రాహుల్ (9వ తరగతి), శ్రీధర్ (9వ తరగతి) విద్యార్థులు నవంబర్ 27న సూర్యాపేట జిల్లా, చింతలపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ సెలక్షన్లలో విశేష ప్రతిభ కనబరిచారు. వారి ప్రతిభను గుర్తించిన సెలక్షన్ కమిటీ వారిని 69వ రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడలు - అండర్-14 బాల బాలికల సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక చేసింది. ఈ రాష్ట్రస్థాయి పోటీలు ఈ నెల 7 నుంచి 9 వరకు మహబూబాబాద్ జిల్లా, నెల్లికుదురు లో నిర్వహించబడనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి , పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మధు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా తరఫున



అండర్-14 విభాగంలో ఈ విద్యార్థులు పాల్గొం టున్నారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందిస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయస్థాయికి చేరుకునేలా మరింత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## కళ్యాణ మహోత్సవ పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 07

మర్యాద పురుషోత్తముడు శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం శ్రీరామనవమి సందర్భంగా పట్టణంలోని శ్రీ శ్రీ వారి జాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. నార్కెట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన శుభపత్రికను శుక్రవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రాంత ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు.



నార్కెట్పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్,ఆలయ చైర్మన్ దోనపాటి ప్రసాద్ పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యేకు పత్రిక అందించి ఉత్సవానికి హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐత రాజు యాదయ్య,పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, ఇడుకుల్ల సంపత్, దావేపల్లి రవి, అలంపల్లి కిషన్, రాధారపు బిక్షపతి, బుర్ర జనార్ధన్,ఆలయ కమిటీ సభ్యులు సామ కొండల్ రెడ్డి,ఐత రాజు రమేష్,కొప్పు భాగ్యమ్మ, పాలకవర్గం సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 7** నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లాల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక అమలు సన్నాహక సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ , ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం పలు కీలక అంశాలను ప్రస్తావించారు : బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు భూ సేకరణ కోసం ..10 కోట్లు విడుదల చేయాలని కోరారు. అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, మూడు చోట్ల ఎదురైతున్న భూ సమస్యను త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొనే లో వోల్టేజ్ సమస్యలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్ సరఫరా మెరుగుపర్చాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు కలెక్టర్లు జిల్లా ఎస్పీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## మిత్రుని జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

**నార్కట్‌పల్లి, ప్రభాతవార్త, మార్చి 07** మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన దొండ బిక్షం పెద్ద కుమారుడు దొండ పరమేష్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు, సోదరులు మరియు సహచర మిత్రులు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మిత్రుని జ్ఞాపకాన్ని నిలబెట్టుకునే ఉద్దేశంతో స్థానిక ప్రాథమిక పాఠశాల మరియు హై స్కూల్‌లలో చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో అవసరమైన పలు సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాత ప్యాడ్లు, పెన్నులు వంటి పరీక్షలకు అవసరమైన వస్తువులను అందజేశారు. అలాగే చిన్నారుల కోసం బిస్కెట్ ప్యాకెట్లు, అరటిపండ్లు పంపిణీ చేసి వారికి ఆనందాన్ని కలిగించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఈ సామాగ్రి



ఎంతో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. దొండ పరమేష్ సామాజిక సేవా భావం కలిగిన వ్యక్తిగా అందరికీ గుర్తుండిపోయారని, ఆయన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించాలని కుటుంబ సభ్యులు, మిత్రులు సంకల్పం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సహాయం చేయడం ద్వారా ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరులు శ్రీకాంత్ యాదవ్, శివ ప్రసాద్ యాదవ్‌తో పాటు సహచర మిత్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, విద్యార్థులకు అవసరమైన సమయంలో సహాయం చేయడం ఎంతో గొప్ప విషయమని తెలిపారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులకు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన శ్రమదానం చేసిన సర్పంచ్, పాలకవర్గం

కట్టంగూర్, మార్చి 8, ప్రభాతవార్త,

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కట్టంగూర్ ప్రాంగణంలో శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ గ్రామ సర్పంచ్ ముక్కాముల శ్యామల శేఖర్, ఉపసర్పంచ్ గుండు రాంబాబు గౌడ్, వార్డు సభ్యులు మండల విద్యాధికారి అంబటి అంజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు కలిసి పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా శ్రమదానం నిర్వహించి పనికిరాని చెట్లు, మొక్కలను తొలగించి పాఠశాల ప్రాంగణం, వంటశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను సర్పంచ్, పాలకవర్గం పరిశీలించారు. విద్యార్థులతో మధ్యాహ్న భోజన నాణ్యత గురించి మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. తరువాత



విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వడ్డకొండ అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ గుండు రాంబాబుగౌడ్, వార్డు సభ్యులు కళ్ళెం నాగేశ్వరరావు, ఏనుగు సైదులు, ఐతగోని సైదులుగౌడ్, ఏకుల సుజాత సైదులు, కానుగు శ్రీను, ముశం లావణ్య ఉమేష్, ఐతగోని సైదమ్మ, మైనం ఉమా అంబేద్కర్, శ్రీరామ సంధ్యా వీరేశం, బొమ్మగాని మహేష్, యర్కల శశిధర్, పులకరం శ్రీను, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నిరంగాల్లో మహిళల ముందంజ

మండల విద్యాధికారి అంబటి అంజయ్య




**కట్టంగూర్, మార్చి 8, ప్రభాతవార్త,** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కట్టంగూర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి అంబటి అంజయ్య మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు విద్య,విజ్ఞానం, వైద్యం, క్రీడలు, రాజకీయాలు తదితర అన్ని రంగాలలో ముందంజలో ఉన్నారని తెలిపారు. మహిళలు దేశానికి, సమాజానికి అందిస్తున్న సేవలు అపారమని పేర్కొన్నారు. వారి కృషి సమాజ అభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని చెప్పారు. మహిళల సేవలను గుర్తించి వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మహిళలు మరింతగా అన్ని రంగాలలో ముందుకు సాగేందుకు అందరూ వారిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల తరపున మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాణి, పి.తేజస్విని, జయమ్మ, కనకదుర్గ, శ్రీదేవి, షాహిదా, బీరెడ్డి నీరజ, యాదమ్మ, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులే ఉపాధ్యాయులైన వేళ

కట్టంగూర్, మార్చి 8, ప్రభాతవార్త,



చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి చక్కగా పాఠాలు బోధించారు. మండలంలోని కురుమర్తి ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉన్నతాధికారులుగా తమ తమ పాత్రలను చక్కగా నిర్వహించారు. ఉత్తమంగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకయ్య, ఉపాధ్యాయులు ఎస్.నర్సిరెడ్డి, డి.అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా నికిత, జిల్లా కలెక్టర్ గా యశస్విని, జిల్లా విద్యాశాఖాధికారి వర్షిత, మండల విద్యాధికారిగా ఉమా, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలిగా ప్రణవి వ్యవహరించారు.

## లిక్కర్ కేసు కొట్టివేత అనంతరం శ్రీవారి దర్శనం చేసుకున్న కవిత

నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 07

లిక్కర్ కేసు కొట్టివేత అనంతరం కల్వకుంట్ల కవిత తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించు కుని మొక్కులు తీర్చు కున్నారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు డా. టీజీ లింగం గౌడ్ కూడా స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కేవలం రాజకీయ కక్షతో తనపై



తప్పుడు కేసు పెట్టారని, కోర్టు తీర్పుతో నిజం వెలుగులోకి వచ్చిందన్నారు. సత్యమే గెలిచిందని పేర్కొన్నారు. అనంతరం తిరుమలలో కవితను కలిసిన డా. టీజీ లింగం గౌడ్ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో కొత్త పార్టీ ఆవిష్కరణ నేపథ్యంలో ప్రజాసేవ కోసం సామాజిక సేవకులు ముందుకు రావాలని, ప్రజలందరికీ మంచి జరగాలని శ్రీవారిని కవిత ప్రార్థించినట్లు తెలిపారు.




# తల్లి త్యాగం - 30 ఏళ్ళ పోరాటం

### పగలు చిన్న ఉద్యోగం, రాత్రిళ్ళు లేడీస్ టైలర్ గా జీవనం

### తల్లి త్యాగం ఎప్పటికీ వృధా కాదు









**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 07, ప్రభాత వార్త:** సమాజంలో ఎన్నో ప్రేరణాత్మక కథలు ఉంటాయి. అయితే తల్లి త్యాగం, పట్టుదల, కష్టపడే మనస్తత్వం కలిసినప్పుడు సాధారణ జీవితమే అసాధారణ విజయగాథగా మారుతుంది. అలాంటి గొప్ప కథే నల్గొండ పట్టణానికి చెందిన వేముల మంగతాయమ్మ జీవితం.1994 ఆగస్టు 10న ఆమె భర్త వేముల చంద్రమోళి మరణించడంతో ఆమె జీవితంలో అతి పెద్ద విషాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో ఆమె వయసు కేవలం 23 సంవత్సరాలు మాత్రమే. అప్పటికే ఆమెకు 8 సంవత్స రాల కుమారుడు, 4 సంవత్సరాలు మరియు 3 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు చిన్నారులు ఉన్నారు. జీవితంలో ఒకేసారి ఎన్నో బాధ్యతలు, కష్టాలు ఎదురైనా ఆమె వెనుదిరగలేదు. కుటుంబాన్ని నిలబెట్టేందుకు మరియు పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు ఆమె న్యాయశాఖలో కరుణా నియామకంపై అటెండర్‌గా ఉద్యోగంలో చేరారు. అయితే ఆ ఉద్యోగం మాత్రమే సరిపోదని భావించి, పిల్లల చదువు మరియు కుటుంబ అవసరాల కోసం పగలు ఉద్యోగం చేస్తూ, రాత్రిళ్లు లేడీస్ టైలర్‌గా కూడా పనిచేశారు. నిద్రలేని రాత్రులు, అలసటతో నిండిన రోజులు - ఇవన్నీ ఆమె జీవితంలో భాగమయ్యాయి. కానీ ఆమె లక్ష్యం ఒక్కటే - తన పిల్లలను మంచి స్థాయికి తీసుకెళ్లడం. ఆమె కష్టానికి దేవుడు కూడా సహకరించాడు. సంవత్సరాల పాటు నిబద్ధతతో పనిచేసి ప్రస్తుతం ఆమె న్యాయశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఇప్పుడు ఆమె 30 సంవత్సరాల త్యాగం ఫలితంగా ఆమె కుటుంబం గర్వించదగ్గ స్థాయికి చేరుకుంది. ఆమె కుమారుడు ప్రకాశ్ గౌడ్ వేముల సిద్దిపేటలో గెజిటెడ్ కేడర్‌లో వ్యవసాయ అధికారిగా సేవలందిస్తుండగా, ఆమె కుమార్తె గీతాంజలి గౌడ్ నార్కెట్‌పల్లి మండలంలోని దాసరిగూడెం గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. మరో కుమార్తె గిరిజా గౌడ్ ఇటీవల చింతపల్లి మండలంలోని బాలాజీ తండాలో పంచాయతీ కార్యదర్శిగా నియామకం పొందారు. ఒకప్పుడు జీవితం ఇచ్చిన కష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్న తల్లి, ఈరోజు తన పిల్లలు ప్రభుత్వ సేవలో నిలబడటం చూసి ఆనందంతో నిండిపోయింది."తల్లి త్యాగం ఎప్పటికీ వృథా కాదు" అనే మాటకు శ్రీమతి మంగతాయమ్మ గారి జీవితం ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తుంది. మూడు చిన్న పిల్లలను ఒంటరిగా పెంచి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దిన ఆమె కథ సమాజంలోని ప్రతి ఒక్కరికీ ప్రేరణనిచ్చే విజయగాథ. 30 సంవత్సరాల కష్టం, కన్నీళ్లు, త్యాగం - ఇవన్నీ చివరికి విజయంగా మారాయి. ఈ విజయాన్ని ఆమె దేవుని కృపగా భావిస్తూ, తన జీవితంలో జరిగిన ఈ ప్రయాణం పట్ల కృతజ్ఞతతో దేవుణ్ణి ప్రార్థిస్తున్నారు. తల్లి ప్రేమ, త్యాగం, పట్టుదల ఉంటే అసాధ్యం అనేది ఏదీ ఉండదని ఆమె జీవితం నిరూపించింది.

# మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుంది

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:** మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని మహిళలు సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టి ఎన్ జి ఓ భవన్ లో ఏర్పాటుచేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దశాబ్ద కాలంలో మహిళల్లో ఎంతో మార్పు వచ్చిందని, సాంకేతికత, నైపుణ్యాల అభివృద్ధితో మహిళలు ఎంతో ప్రగతి సాధించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల సంక్షేమం, అభివృద్ధి కి అనేక పథకాల అమలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకొని మరింత వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సుధా మూర్తి లాంటి మహిళ మూర్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# 2025-26 రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. మార్చి 7** శనివారం ఉదయాదిత్య భవన్ లో రబీ ధాన్యం సేకరణ సన్నాహక ,శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. జిల్లాలో రబీలో సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ఉందని , రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ అన్నారు. అవసరమైన చోట కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచే అవకాశం కల్పించామని , ధాన్యం కొనుగోళ్లు చేసిన 24 గంటల్లో పేమెంట్ చేయాలని, కేంద్రాల్లో గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం పరికరాల వంటి అన్ని సదుపాయాలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. గన్ని బ్యాగుల కొరత, రవాణా సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ,మిల్లులకు ధాన్యం తరలించిన వెంటనే దిగుమతి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, రైతుల చెల్లింపులు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన వెంటనే చేయాలని ఆదేశించారు. రైతులతో మాట్లాడేటప్పుడు అధికారులు సహనంగా, గౌరవంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వేసవికాలం నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంట్లు, కుండల్లో చల్లటి మంచినీరు,నీడ ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలి. ధాన్యం వర్షం లేదా ఎండకు దెబ్బతినకుండా టార్పాలిన్లు ఉపయోగించి భద్రపరచాలని చెప్పారు. ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వివరాలను ట్రక్ షీట్‌లో నమోదు చేసి రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా కొనుగోలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, జిల్లా పౌరసరఫల అధికారి వెంకటేష్ ,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి,డి సి ఓ పత్యా నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, పౌర సరఫరాల డి ఎం రామ్ పత్ నాయక్ , ట్రాన్స్పోర్ట్ అధికారి లావణ్య ,మెట్రాలజి అధికారి శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

# వడ్డెరల హక్కుల సాధనే లక్ష్యం

### రాష్ట్రవ్యాప్తంగా మార్చి 8న ఎమ్మెల్యేలకు వినతి పత్రాల అందజేత.

### దశాబ్దాల నిర్లక్ష్యానికి ముగింపు పలకాలి

### : దేవరకొండ వడ్డెర సంఘం అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ.



**దేవరకొండ, మార్చి 07,ప్రభాత వార్త :** వడ్డెర కులస్తుల ఆత్మగౌరవం మరియు హక్కుల సాధన కోసం తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివరాత్రి ఆయుల మల్లు పిలుపు మేరకు ఈ నెల 8వ తేదీ (ఆదివారం) ఉదయం 9 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని చేపట్ట నున్నట్లు దేవరకొండ వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఇరగదిండ్ల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఉద్యమం కేవలం ఒక కార్యక్రమం కాదని, దశాబ్దాలుగా వడ్డెర జాతి ఎదుర్కొంటున్న నిర్లక్ష్యానికి, అన్యాయానికి వ్యతిరేకంగా సాగుతున్న చైతన్యపు ప్రతిఘటన అని పేర్కొన్నారు. గత 27 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వడ్డెర కార్పొరేషన్ అంశాన్ని ప్రజా ఎజెండాగా మార్చి, దానిని సాధించుకోవడమే ఈ ఉద్యమ ప్రధాన ఉద్దేశ్యం. వడ్డెర కార్పొరేషన్‌కు రూ. 1000 కోట్లు కేటాయించాలని, ఇది తమ హక్కు అని ఆయన స్పష్టం చేశారు. వడ్డెర్ల ఆర్థికాభివృద్ధి, విద్య మరియు ఉపాధి హక్కులను వ్యవస్థీకృతంగా సాధించేందుకు ఈ కార్పొరేషన్ ఒక బలమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ నిర్మాణంలో వడ్డెర కులస్తులు కీలక భాగస్వాములుగా ఉన్నప్పటికీ, వనరుల పంపిణీలో మాత్రం ఎప్పుడూ అన్యాయానికి గురవుతున్నారని ఇరగదిండ్ల కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మన ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులకు మన సమస్యలను వివరించి, రాజకీయ వేదికల ద్వారా మన గళాన్ని విని పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ చారిత్రాత్మక ఉద్యమంలో దేవరకొండ నియోజకవర్గంలోని వడ్డెర కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరం

### డిఎస్పి శ్రీనివాసరావు.

**దేవరకొండ,మార్చి 07, ప్రభాత వార్త :** అత్యంత అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో ఒకటిగా ఉన్న రోబోటిక్స్ వలన విద్యార్థులు తమ జీవితంలో ప్రారంభ దశలోనే నేర్చుకున్నట్లయితే వారికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని దేవరకొండ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం దేవరకొండ పట్టణంలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కే టి ఎస్ ఆవిష్కార్ రోబో ఫెస్ట్ 2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతినిధులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి పలు సూచనలు చేసి విద్యార్థులు రోబోటిక్స్ వల్ల ఊహ శక్తి, ఏకాగ్రత, శ్రద్ధ, పరిశీలన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటరెడ్డి, రఘువీరా చారి, రోబోటిక్స్ వ్యవహార కర్త శర్మ, పాఠశాల డైరెక్టర్ రాజ్ కుమార్ , ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన సదస్సు

**వలిగొండ మార్చి 7 ప్రభాతవార్త :**

మండలంలోని వేములకొండ రైతు వేదిక నందు శనివారం ఆత్మ సౌజన్యంతో వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞాన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరువాక శాస్త్రవేత్త డా,,శ్రీలత పాల్గొని మాట్లాడుతూ రైతులు వరి, పత్తి పంటల యాజమాన్య పద్ధతుల గురించి, సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రయోజనాల గురించి, నానో యూరియా ప్రయోజనాలను , విత్తన ఎంపికలు తీసుకోవలసిన జాగ్రత్తలను, అధిక సాంద్రత పత్తి సాగు గురించి దాని ప్రయోజనాల గురించి, నిషేధిత బీగి పత్తి విత్తనాల వలన కలిగే నష్టాల గురించి రైతులకు



వివరించారు. మండలం వ్యవసాయ అధికారిని అంజనీ దేవీ మాట్లాడుతూ పచ్చి రొట్టె ఎరువులు ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కలమ్మ యాదయ్య, వేములకొండ గ్రామం ఉప సర్పంచ్ సాయికుమార్, ఏఈవో లు భగీరథ, సాయి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన మెమోను తక్షణమే రద్దు చేయాలి

**బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలను పంచాయతీల ద్వారానే చెల్లించాలని నిర్ణయిస్తూ మార్చి 2న జారీ చేసిన మెమోను తక్షణమే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు గాడి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ఎంపీడీఓ, ఎంపీఓ, సూపరిండెంట్ లకు శనివారం వినతి పత్రాలు అందజేశారు. అనంతరం పోచంపల్లి చౌరస్తాలో ప్రభుత్వం జారీ చేసిన జీవో మెమో లను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగుల తరహాలోనే ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, కార్మికుల ఖాతాలోని వేతనాలు జమ చేయాలని కోరారు. ప్రభుత్వం కార్మికుల బకాయి వేతనాలను ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కార్మికులకు చెల్లించాలన్నారు. ఎండలు తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో కార్మికులకు భద్రతను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పని కల్పించాలన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అంటువ్యాధులు అనారోగ్యాలు కలగకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ పంచాయతీ కార్మికులు




సేవలందిస్తున్నారని అన్నారు. ఏళ్ల తరబడి పనిచేసిన పనికి భద్రత, పర్మినెంట్, కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు చెల్లింపు ప్రక్రియలో జరుగుతున్న ఇబ్బందులకు శాశ్వతమైన పరిష్కారం చేపట్టాలని అన్నారు. కార్మికుల వివరాలలో అందరిని ఆన్లైన్ లో నమోదు చేసి ఎలాంటి పొరపాటు లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు నాంపల్లి భాస్కర్, నాయకులు పాశం బాలయ్య, కాడిగళ్ల బాబు, ఉపేందర్, సుధాకర్, తొర్రి యాదగిరి, మల్లేష్, పొట్ట లక్ష్మి ్మ, నరసమ్మ, మైసయ్య, ఈశ్వరమ్మ, మమత, దేవమ్మ, సుగుణ, లింగమ్మ, పాపమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మూసీ నది శుద్ధికరణకు ఈ బడ్జెట్ సమావేశాల్లో నిధుల కేటాయించాలి

**బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం ప్రవేశపెట్టే బడ్జెట్ లో భువనగిరి జిల్లాల్లోని మండలాల మీదుగా ప్రవహిస్తున్న మూసీ నీరు శుద్ధికరణకు తగిన నిధులు కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ డిమాండ్ చేశారు. బీబీనగర్ పోచంపల్లికి మండలాలకు రాకపోకలు సాగించడానికి అత్యంత కీలకమైన రుద్రవెల్లి జూలూరు మధ్యలో ఉన్న మూసీ నదిపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జి నిర్మాణ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని ప్రభుత్వానికి సూచించారు.సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో మండల కమిటీ సభ్యులు ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత రెండు సంవత్సరం క్రితం ప్రాంతానికి వచ్చి ఈ నీటిని మొత్తం కూడా శుద్ధి చేస్తామని చెప్పి నేడు మాత్రము హైదరాబాదు ప్రాంతంలో మాత్రమే సుందరీ కరణ చేస్తానని చెప్పడం సరైనది కాదని అన్నారు. పాలకులు హామీలు ఇవ్వడం ఆ తర్వాత మరవడం ఆనవాయితీగా మారిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూసీ ప్రక్షాళన కోసం జల్ శక్తి అభియాన్ నిధులు వెంటనే విడుదల చేయాలని,



గంగానది తరహాలో మూసీ ప్రక్షాళనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించాలని, రాష్ట్ర మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ పరిధి పెంచి యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మూసీ జల కాలుష్యం నుండి ప్రజలను కాపాడి మూసీ ఆయకట్టు ప్రాంతానికి గోదావరి కృష్ణా జలాలు అందించాలని సూచించారు.అనంతరం నూతన సిపిఎం మండల కార్యదర్శిగా బండారు శ్రావణ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎస్. డి ఉమర్, పొట్ట యాదమ్మ, ఓవల్దాస్ సతీష్, మండల కమిటీ సభ్యులు రేస్ రామచంద్రారెడ్డి, బాలబోయిన జంగయ్య, మేకల బాబు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

**మోత్కూర్ మార్చి 07 ప్రభాతవర్త;**

మహిళలు సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో సాధికారిత సాధించినప్పుడే సమాజంలో లింగ వివక్షత పూర్తిగా నిర్మూలించబడుతుందని మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాడు పాఠశాల ఆవరణలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ మార్పులో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. ముఖ్యంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో



మహిళలు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడడం మహిళా సాధికారితకు నిదర్శనమని, ఈ మార్పు అత్యంత హర్షణీయమని పేర్కొన్నారు. మహిళలు తమ ఆత్మవిశ్వాసంతో అన్ని అడ్డంకులను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.

**ఆత్మకూర్ ఎం మార్చి 7 ప్రభాతవార్త.**

ఆత్మకూర్ ఎం ప్రాథమిక పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవం విద్యార్థిని విద్యార్థు లు ఘనంగా వివిధ హోదాల్లో పాత్రలు నిర్వహించారు విద్యార్థులు కలెక్టర్గా దినేష్ రెడ్డి డీఈఓ గా కృష్ణవంశీ ఎంఈఓ గా సహజ డాక్టర్ గా లిఖిత ఎస్సై గా ధనలక్ష్మి ్మ ఎం సి చైర్మన్గా భార్గవి ప్రధాన ఉపాధ్యాయులుగా భరత్ కుమార్ టీచర్లుగా మానస, దీక్ష ే ం వ తి విజయలక్ష్మి ్మ కీర్తన



శివకుమార్ రిత్విక్ అభినయ్ గోపి లు వివిధ హోదాల్లో పాత్రను ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులను ఆశ్చర్యపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిత్తరంజన్ ఉపాధ్యాయులు గడ్డమీద శ్రీను గౌడ్ సంతోష , లలిత రాణి లు పాల్గొన్నారు




## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందం

**ఆత్మకూర్ ఎం మార్చి 7. ప్రభాత వార్త.**



ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు మోలిక సదుపాయాలను అంచనా వేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందం గురువారం మండలంలో పల్లెర్ల ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ టి రవి కిరణ్ మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు పాఠశాల పని తీరుపై ప్యానల్ ఇన్స్పెక్షన్ బృందం తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు పాఠశాల పరిశుభ్రత క్రీడలు లైబ్రరీ నిర్వహణ ఉపాధ్యాయుల డైరీలు లెసన్ ప్లాన్స్, ఎఫ్ ఎల్ ఎన్, ఎఫ్ ఎల్ ఎస్ ఉపాధ్యాయుల హాజరు, స్టాక్ రిజిస్టర్ లను మధ్యాహ్న భోజన పథకాన్ని తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు వనం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు మోహన్ కుమార్ సోమయ్య ఈ రజిత లు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ హోం మినిస్టర్ మాధవరెడ్డి 26 వర్ధంతి

**ఆత్మకూర్ యం మార్చి 7 ప్రభాతవార్త.**



ఉమ్మడి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మాజీ హోమ్ మినిస్టర్ ఎలిమి నేటి మాధవరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా శనివారం నాడు ఆత్మకూర్ ఎం మెయిన్ రోడ్డు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పి పూర్ణచంద్రరాజు మోదుగుంట గ్రామ సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మా రెడ్డి మామిడి సాంబార్ రెడ్డి అంజయ్య టిడిపి అభిమానులు పాల్గొన్నారు

## ముగిసిన వార్డు సభ్యుల శిక్షణ తరగతులు

**బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త:**

మండల పరిషత్ కార్యాలయంలో మూడు దఫాలుగా జరిగిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా చివరి బ్యాచ్ వార్డ్ సభ్యులకు శిక్షణ తరగతులు శనివారం ముగిసినట్లు సూపరిండెంట్ ఏ.హరి శివకుమార్ తెలిపారు. చివరి బ్యాచ్ శిక్షణ తరగతులు పాల్గొన్న 10 గ్రామాల వార్డు సభ్యులకు శిక్షణ ముగింపు రోజు ధ్రువీకరణ పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



# బీసీ హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దాం

మిర్యాలగూడ,మార్చి 7. ప్రభాతవార్త:.

జనాభాలో 50 మించిన బీసీల హక్కుల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమిద్దామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో బీసీ లకు 50వేల కోట్లు కేటాయించాలని కోరుతూ ఈ నెల 9న సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ధర్నా లను విజయవంతం చేయాలంటూ శనివారం స్థానికంగా నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 79 ఏళ్ళు పూర్తి అయినప్పటికీ పాలకులు ఎప్పుడు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని వారిని మోసం చేస్తున్నారన్నారు. బీసీలు తమ ఓటు తామే వేసుకోవాలంటూ బీసీ డిక్లరేషన్ పే రుతో పాలకులు బీసీలను మోసం చేసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్లు 21 హామీలు ఇచ్చి వాటి అమలును గాలికి వదిలేసారన్నారు. బీసీ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న పీ రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అఖిలపక్ష బీసీ సంఘాల సమావేశం ఏర్పాటు చేసి వారు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు.



## వార్డుల్లో పారిశుధ్య చర్యలు మెరుగు పర్చుతాం

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ని అన్ని వార్డుల్లో పారిశుధ్య చర్యలు మెరుగు పరుస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం ఆమె 42, 43 వ వార్డుల్లో పర్యటించారు. వీదుల్లో తిరిగి ప్రజలను పెన్షన్, ఉచిత కరెంటు, సన్న బియ్యం తదితర సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగడం తో పాటు సమస్యలను ప్రజలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. వార్డులో నెలకొన్న రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాల సమస్యను 43 వ వార్డు కౌన్సిలర్ షబానా అయూబ్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా, పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అవసరమైన చోట డ్రైనేజీ కాలవలు నిర్మించడంతో పాటు పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.



ఏ సమస్య వచ్చినా కౌన్సిలర్ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిదే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 42 వ వార్డు కౌన్సిలర్ చంద్రకళ, మున్సిపల్ అధికారులు నవీన్, వెంకటరమణ, వార్డు ఆఫీసర్ ఎల్లయ్య, స్థానికులు రియాజ్, అవేజ్, నిసార్ పాషా, విజయ్,మన్సూర్, స్వామి, శ్రీను, హాసన్, జంగయ్య, రాము, తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడలో జాతీయస్థాయి పద్య నాటక ,సాంఘిక నాటిక పోటీలు

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, ఎఫ్.డి.సి. మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు, నృత్యోత్సవాలు ఈనెల 9వ తేదీ (సోమవారం) నుంచి ఈనెల 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు టి రామచంద్రరావు, అధ్యక్షులు పి. రామావతారం, ప్రధాన కార్యదర్శి పి. కృష్ణమూర్తి, కోశాధికారి పి.వెంకటలక్ష్మి శ్రీ నారాయణశర్మ లు తెలిపారు. శనివారం పట్టణంలోని నాటక నాటిక పోటీలు నిర్వహించే వేదిక కళాభారతి మినీ రవీంద్ర భారతి ఆడిటోరియం వద్ద ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీలతో పాటు ప్రతిభ కనబరిచిన కళాకారులకు "నందిని అవార్డ్స్ 2026" అందజేయనున్నామని తెలిపారు. ఈనెల 9న ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు కళ్యాణ మండోదరి పద్య నాటకం మహబూబ్ నగర్ జిల్లా నవజ్యోతి కళామండలి జడ్చర్ల వారిచే ప్రదర్శించబడుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు సభ ప్రారంభం తడకమళ్ళ రామచంద్రరావు రచించిన నాటకాల అవిష్కరణ, రాత్రి 7 గంటలకు త్యాగ శ్యామ దీక్ష తార్ ఆరాధన సప్తహంలో భాగంగా ఎన్ సి



ఆర్ సంగీత పరిషత్ ద్వారా సంగీత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈనెల 10వ తేదీన ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 2:30 గంటలకు శివ లీలలు పద్య నాటకం, కడప జిల్లా పొద్దుటూరు శ్రీ వెంకట సాయివెలుగు కళాకారుల సమాజం సాయంత్రం 5 గంటలకు ఎవరు సాంఘిక నాటిక గుంటూరు జిల్లా తెనాలి అద్దేపల్లి ఆరాధ్య ఆర్ట్స్ వారిచే ప్రదర్శించబడుతుందన్నారు సాయంత్రం 6 :30 గంటలకు తరమెల్లి పోతున్నది సాంఘిక నాటిక గుంటూరు జిల్లా శ్రీ కరుణం సురేష్ మెమోరియల్ థియేటర్ వారిచే రాత్రి 8 గంటలకు ఇంద్రప్రస్థం సాంఘిక నాటిక గుంటూరు జిల్లా అభినయ ఆర్ట్స్ వారిచే ప్రదర్శించబడుతుందన్నారు. ప్రేక్షకులు వేలాది సంఖ్యలో పాల్గొని నాటక, నాటిక పోటీలు జయప్రదం చేయాలని వారు కోరారు.

## అంగన్వాడి చిన్నారుల పోషకాహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ

బీబీనగర్, మార్చి 7 ప్రభాతవార్త:



అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అందిస్తున్న పోషక ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సర్పంచ్ సిద్ధగోని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. మండలంలోని రాఘవపురం గ్రామంలో గల అంగన్వాడి కేంద్రాన్ని పాలకవర్గం సభ్యులతో కలిసి శనివారం సందర్శించారు. భోజనం నాణ్యత ప్రమాణాలను భోజనాలు చేసి పరిశీలించారు. అంతకుముందు 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి వార్డు సభ్యులు దొంతి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తోరుపునూరి రవి, న్యాలపట్ల అజయ్, బుయ్య పాండు, జక్కి నగేష్, రక్తని పూర్ణిమ, బండారి అశ్విని, పొట్ట మంగమ్మ, గుంటిమీది విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నానో ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు

రామన్నపేట, మార్చి 7 ప్రభాతవార్త



మండలంలోని ఇంద్రపాలనగరం రైతు వేదికలో శనివారం మండల వ్యవసాయ అధికారి అజాజ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో సమగ్ర వ్యవసాయం, నానో ఎరువుల వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాజ్అలీ ఖాన్ తో పాటు గ్రామ సర్పంచ్ గర్దాసు విక్రమ్ లు మాట్లాడుతూ నానో ఎరువుల వాడకంలో రైతులు మెళుకువలను తెలుసుకొని సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నల్ల జయసుధ స్వామి, మందడి విద్యాసాగర్ రెడ్డి ,రాజన్న గారి రమేష్, రవ్వ నరసింహ, జిల్లా ధనంజయ, గర్దాస్ వెంకటేష్, శివగల్లా ముత్యాలు, తుమ్మల శేఖర్ ,బోనగిరి సంజీవ, వెలిమినేటి నరేష్, గడ్డం సాయి, కూసుకుంట్ల సత్తయ్య, వీర్లపల్లి రమేష్ ,జిట్టబోయిన వెంకటేష్, రాధారకు నరసింహ, రాధారపు మల్లేష్, రాస సత్తయ్య,, గిరిబాబు, పగడాల సుదర్శన్, నీరుడు వెంకటేష్, మంటి బిక్షం, భూతం భిక్షం, మేకల నరేందర్, చిందం బిక్షపతి, కూసుకుంట్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## మిర్యాలగూడ వార్త



## కనీస వేతన చట్టాన్ని అమలుపర్చాలి

మిర్యాలగూడ, మార్చి 7. ప్రభాతవార్త:.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ, సూపర్వైజర్, వైద్య ఆరోగ్య సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతన చట్టాన్ని అమలుపర్చాలని ఎస్ పి ఎస్ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కుర్రి సైదయ్య అన్నారు. ఈ మేరకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని హైదరాబాదులో రాష్ట్ర వైద్యాధిక శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహకు అందజేశారు. శనివారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ థర్డ్ పార్టీ ( బెడ్ సైడు కాంట్రాక్టు) విధానాన్ని రద్దుచేసి ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న తమకు ఏజెన్సీల ద్వారా కాకుండా ప్రభుత్వం నేరుగా ఐఎఫ్ఎమ్ఐఎస్ విధానంలో కనీస వేతనం 26 వేల రూపాయలను తమ బ్యాంకు ఖాతాలో వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 60 ని సవరణ చేసి17,800 మల్లి కార్మికులను ఆదుకోవాలన్నారు. ఆయన వెంట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బొ స్క నరేష్, ఉపాధ్యక్షులు మాతంగి అనిల్ కుమార్, వైనాల రవి, కోశాధికారి పత్తిపాటి శ్రీనివాస్, సమీక్ష కార్యదర్శులు గొర్రె నాగరాజు, అంజలి, శ్రవణ్ కుమార్ లతో పాటు పలు జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## తుంగపాడు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త:.



సర్పంచిగా ప్రజలు ఇచ్చిన ఈ అవకాశాన్ని అధికారం గా భావించకుండా అందరి సహకారంతో ప్రజా భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తుంగపాడు సర్పంచ్ బెడదూరి వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యక్రమ నిర్వాహ ణపై పాలకమండలి సభ్యులతో సమీక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన మొదటి విడత కార్యక్రమంలో గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు , పచ్చదనం పరిశుభ్రత తదితర వాటికి ప్రాధాన్యతకు ఇచ్చి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని రోడ్లను, డ్రైనేజీలను శుభ్రం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, ఉప సర్పంచ్ నర్సింహ, వార్డు సభ్యులు, సిబ్బంది తదితరులున్నారు.

## ముగిసిన తొలి విడత వార్డు సభ్యుల శిక్షణ

అడ్డగూడూరు,మార్చి 07 ప్రభాత వార్త



:గత ఐదు రోజులుగా పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల మొదటి విడత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. మండల కేంద్రంతో పాటు చౌల్లరామారం, గట్టుసింగారం, లక్ష్మీ దేవికాలువ, ధర్మారం, కంచనపెల్లి, రేపాక గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 76మంది వార్డు సభ్యులకు విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ ఇచ్చినట్లు ఎంపీడీవో శంకరయ్య. అనంతరం వార్డు సభ్యులకు శిక్షణ పత్రాలను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీవో నవీన్, మాస్టర్ ట్రైనర్లు, ఆయా గ్రామాల ఉపసర్పంచ్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలు సాధించాలి

## రామ్ సైదులు జై భీమ్ దీక్ష అందరికీ ఆదర్శం



**గరిడేపల్లి, మార్చి 7, ప్రభాతవార్త :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనను ఆశయాలను ప్రతి ఒక్కరు సాధించాలని తెలంగాణ మాదిగ జేఏసీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు అన్నారు. గరిడేపల్లి లో పొనుగోడు గ్రామానికి చెందిన నందిపాటి నరహరి జై భీమ్ దీక్ష చేపట్టిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ ఆశయాలను, ఆలోచనలను అనుసరిస్తూ భారత రాజ్యాంగ గొప్పతనాన్ని చాటుతూ జై భీమ్ దీక్ష చేపట్టడం ఎంతో గర్వకారణమని అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష చేపట్టడం అందరికీ ఆదర్శం అన్నారు. మానవ హక్కుల కోసం అంబేద్కర్ అందరికీ సమన్యాయం కల్పించాలంటూ అనేక పోరాటాలు చేసిన విషయం ఆయన గుర్తు చేశారు. దళిత జాతి ఉద్ధరణ కోసం అంబేద్కర్ జననేని కృషి చేశారన్నారు. 18 సంవత్సరాలు నిండిన అందరికీ ఓటు హక్కు కల్పించడమే కాకుండా మహిళలు, కార్మికుల అభివృద్ధి కోసం పాటుపడ్డారని తెలిపారు. మొదట దీక్ష చేపట్టిన నరహరి కి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి దీక్షామాలను అందించారు. కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి, తెలంగాణ సంస్కృతి సంఘం నాయకులు కోట వీరస్వామి, స్ఫూర్తి యువజన సంఘం అధ్యక్షులు అనంత కరుణాకర్ గౌడ్, జై భారత్ జిల్లా నాయకులు రణపంగు శ్రవణ్, వార్డు సభ్యులు నకరికంటి రమేష్, రామ్ మధు, నాయకులు కీసరి నాగయ్య, పాతకోటి లింగారెడ్డి, నందిపాటి రమేష్, మేధారి రాంబాబు, పిట్ట నరసయ్య, పందిరి చంటి పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు

**మేళ్ళచెరువు మార్చి 07 ప్రభాతవార్త:** స్థానిక శ్రీగోదాభూనీళసమేత శ్రీవెంకటేశ్వరస్వామి శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వర స్వామి ఆలయాలలో శనివారం సందర్భముగా శ్రీవిష్ణుసహస్రనామ పారాయణములు, కుంకుమార్చనలు, అభిషేకములు, ఆరాధనలు, హారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనక్రిష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషుతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మ పవళింపు సేవా ఉత్సవం

**మేళ్ళచెరువు మార్చి 07 ప్రభాతవార్త:** మండలములోని వేపలమాధారం గ్రామములో గల శ్రీలక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి ఆలయములో, స్థానిక శ్రీలక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి ఆలయములో శనివారం కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో భాగంగా పవళింపుసేవాఉత్సవం, ఉయ్యాలసేవ, దోళోత్సవం, అభిషేకములు, అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనా కార్యక్రమాలు, గుడిసేవలు, అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయాల అర్చకులు, ఆలయ కమిటీల సభ్యులు భారీసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులకు కంకర కష్టాలు

**కంకర మిల్లు యాజమాన్యాల తీరుపై సర్పంచుల ఆగ్రహం**

**స్థానిక అభివృద్ధి పనులకు కంకర అందించాలి**

**స్థానిక పనులకు లేదంటూ...**

**దూర ప్రాంతాలకు తరలించడంపై ఆగ్రహం**

**అభివృద్ధి పనులకు కంకర ఇవ్వకుంటే ఆందోళన చేపడతాం**

**గరిడేపల్లి, మార్చి 7, ప్రభాతవార్త :** మండలంలోని కంకర మిల్లుల యాజమాన్యం స్థానిక గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులకు అవసరమైన కంకర ను అందించాలని అబ్బిరెడ్డిగూడెం, అప్పన్నపేట, వెంకట్రాంపురం సర్పంచులు ఎడవెల్లి కమలమ్మ, నందిపాటి కవిత, కీసరి వెంకటరమణ లు డిమాండ్ చేశారు. గరిడేపల్లిలో వారు శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఖనిజ సంపదతో వ్యాపారం చేసుకుంటూ కోట్ల రూపాయలు గడిస్తున్న యాజమాన్యాలు స్థానిక అభివృద్ధి పనులకు కంకర ఇవ్వకుండా మొండిచేయి చూపడం సరైనది కాదన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. గ్రామాలలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు అవసరమైన కంకర ను మార్కెట్ ధర ప్రకారమే అందించాలని సంబంధిత యాజమాన్యాలను కోరగా అందుబాటులో లేదంటూ దాటవేస్తున్నారని తెలిపారు. ఒక టన్ను 700 నుంచి 750 రూపాయలకు అమ్ముతున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులకు అభివృద్ధి పనులకు కంకరను ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు కంకర ను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉన్న గ్రామాల్లోని రైతులు తన సొంత అవసరాల కోసం కంకర మిల్లులకు వెళితే అందుబాటులో లేదని చెప్పి, ప్రతిరోజు వందల టన్నుల కంకర ను ఇతర ప్రాంతాలకు అమ్ముకుంటున్నారని, స్థానిక అవసరాల కోసం వెళ్తున్న వారిపై దురుసుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో కంకర ను మిర్యాలగూడ, దామరచర్ల, వేములపల్లి మండలాల్లో అమ్ముతున్నారని తెలిపారు. రైల్వే పనులకు రాయాలిటీ, సీనరేజ్, జీఎస్టీ ఉండకపోవడంతో ఆ పనులకు అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు. మిల్లు వద్దకు వచ్చే రైతులకు, స్థానికులకు రాయాలిటీ, సీనరేజ్ చెల్లించాల్సి ఉంటుంది కాబట్టి కంకర లేదని చెప్తున్నారని ఆరోపించారు. మార్చి నెల ఆఖరి వరకు ఎన్ఆర్జీఎస్ పనులను పూర్తి చేయాల్సి ఉన్నదని చెప్పినప్పటికీ వాటితో మాకు అవసరం లేదని కంకర ఇవ్వమని చెప్పటం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గరిడేపల్లి మండల పరిధిలోని సర్వారం, లక్ష్మీపురం, అబ్బిరెడ్డిగూడెం, అప్పన్నపేట, కీతవారిగూడెం గ్రామాల పరిధిలో కంకర మిల్లులు ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారం బ్లాస్టింగ్లు చేపట్టడంతో గ్రామాల్లో ఇల్లు పగుళ్ళు ఏర్పడి స్థానికులు నష్టపోతున్నారని వారు తెలిపారు. అయినప్పటికీ పరిశ్రమలకు సహకరించాలని ఒకే కారణంతో గ్రామస్తులు పరిశ్రమల నిర్వహణకు తోడ్పడుతుంటే ఆయా గ్రామాల అభివృద్ధి కోసం అవసరమైన కంకణం అమ్మకపోవడమే కాక మిల్లు వద్దకు వెళ్ళిన వారికి కనీస గౌరవాన్ని కూడా అందించకపోవడం పట్ల యాజమాన్యాల తీరును వారి తీవ్రంగా ఖండించారు. మిల్లులు ఏర్పాటు చేసిన సమయంలో పరిసర గ్రామాలకి కంకరలో రాయితీ ఇస్తామని చెప్పి ఇప్పుడు కంకర అమ్ముకుండా ఇబ్బందికి గురి చేస్తున్నారని తెలిపారు. గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్రమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ విషయంలో చొరవ తీసుకొని గరిడేపల్లి మండలం పరిసర గ్రామాలకు కంకర సరఫరా అయ్యే విధంగా చూడాలని వారు కోరారు.

# పది పరీక్షలకు 4కేంద్రాలు 673 మంది విద్యార్థులు

**మేళ్ళచెరువు మార్చి 07 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మేళ్ళచెరువులో 10వ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు 4 కేంద్రాలను ఏర్పాటు చేసామని, ఈ 4 కేంద్రాలలో 673 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తారని శనివారం మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి తెలిపారు. 1వ కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 151మంది, 2వ కేంద్రం అబాస్ ఉన్నత పాఠశాలలో 180మంది, 3వ కేంద్రం కృషి ఉన్నత పాఠశాల1 లో 162 మంది, 4వ కేంద్రం కృషి ఉన్నత పాఠశాలబి లో 180 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తారని 36మంది ఇన్విజిలేటర్లు, 4 గురు చీఫ్ సూపరింటెండెంట్లు, 4గురు డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, పరీక్షల నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తారని తెలిపారు.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి. మార్చి 07 ప్రభాతవార్త:**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు.ఈ కార్య క్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్,ఆలయ కార్యనిర్వహణ అధికారి, అర్చకులు జ్యోతి పద్మనాభ చార్యులు,రామాచార్యులు,లక్ష్మీనరసింహమూర్తి,ఐద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రత పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

## ఫ్యాక్టరీస్ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి



**మేళ్ళచెరువు మార్చి 07 ప్రభాతవార్త:** స్థానిక మైహోమ్ ఇండస్ట్రీయస్ మహా సిమెంట్ ప్రాంగణములో శనివారం జరిగిన 55వ జాతీయ భద్రతా వారోత్సవాల ముగింపుసభలో పరిశ్రమల డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి మాట్లాడుతూ ప్రమాదాలు జరుగకుండా భద్రతపట్ల అన్ని జాగ్రత్తలు పాటించాలని భద్రతను మెరుగుపరచటానికి అందరికి అవగాహన కల్పించాలని కోరారు. అందరితో భద్రతా ప్రతిజ్ఞను చేయించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. భద్రత గురించి ఉద్యోగులకు కార్మికులకు కుటుంబాల సభ్యులకు విద్యార్థులకు నిర్వహించిన వివిధ కార్యక్రమాల పోటీలలో అధిక మార్కులు సాధించినవారికి బహుమతులను అందచేసారు. భద్రతకు సంబంధించిన ముగ్గులను తిలకించారు. ఈ కార్యక్రమాలలో పరిశ్రమ అధికారులు శ్రీనివాసరావు, శ్రీరామ్, సూర్యనారాయణ, వేణునాయుడు, అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, పరిశ్రమ కాలనీలో గల అన్ని కుటుంబాల సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ దంపతుల చిత్ర పటానికి పాలాభిషేకం



**పాలకీడు మార్చి 07, ప్రభాతవార్త** పాలకీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం నుండి ఎల్లాపురం గ్రామం వరకు డబుల్ రోడ్ కు సుమారు 16 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై గుడుగుంట్ల పాలెం గ్రామంలో లో ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి రెడ్డి దంపతుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మునగాల వరలక్ష్మి రామాంజిరెడ్డి, గుత్తికొండ భూపాల్ రెడ్డి, సురేష్, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ, భూక్యా గోపాల్ నాయక్, బైరెడ్డి జితేందర్ రెడ్డి, బెల్లంకొండ నరసింహ రావు, సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అందే రాజు,నర్సిరెడ్డి, శేషి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,అంజి,జానయ్య,పాల్గొన్నారు.

## గోదావరి జలాలతో చెరువులు నింపాలని సర్పంచుల వేడుకోలు



రాజాపేట మార్చి 7 ప్రభాతవార్త

వేసవి తొలి దశలోనే బోరు బావులు ఎండిపోతున్నాయని గోదావరి జలాల తో చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని కోరుతూ మండలంలోని సర్పంచులు వేడుకుంటున్నారు. శనివారం రాజపేట మండలం పాముకుంట రెవిన్యూ పుట్టగూడెం, కొండ్రెడ్డి చెరువు, మల్లెగూడెం గ్రామల సర్పంచ్ లు రైతులు అఖిలపక్షం ఆద్వర్యం లో 60 మంది రైతులతో కలిసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి తన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు.రాజపేట మండలంలో ప్రతి వేసవి కాలంలో పంట పొలాలు ఎండి పోతున్నాయని, ఈ ఏడు వర్షాలు పడి చెరువు నిండడంతో సేద్యం చేసి ఎకరానికి పెట్టుబడి రూ. 25000 పెట్టుబడి పెట్టగా ఫిబ్రవరి నెల 2వారం లోనే చెరువు ఎండి నీళ్లు లేకా పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. 15 ప్యాకేజీ కింద జగదేవ్పూర్ నుండి మొల్ల చెరువు వరకు కాలువ ద్వారా త్వరగా చెరువులు నింపాలని వినతి పత్రం ఇచ్చారు. విషయంపై విప్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందిస్తూ త్వరలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి పనులు మొదలు పెడతాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాముకుంట సర్పంచ్ రంగ నరేష్,పుట్టగూడెం సర్పంచ్ రాంజీ నాయక్,కొన్రెడ్డిచేరువు ఉప్పరి నరేష్, మొల్లగూడెం సర్పంచ్ జన్నెపల్లి బాల్ రాజ్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విట్టల్ నాయక్ ,లచ్చా నాయక్, ఉప సర్పంచ్ రాజు, దేవుల నాయక్, రాములు నాయక్, లక్ష్మణ్ నాయక్ ,మాజీ సర్పంచ్ వీర స్వామి, సాయిలు,మాన్య నాయక్, నరసింహ నాయక్, భూక్యా భంగి నాయక్, చందు నాయక్, పాండు గౌడ్, పెద్దులు, కుమార్ నాయక్, జయరాములు, కర్రె శేఖర్, సంతోష్,గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే నర్సింలు, తోకల రవి,ఉప్పరి సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి:

ఆలేరు, మార్చి 7, ప్రభాతవార్త :

రైతు భరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు సీపీఎం మండల కార్యాలయంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ. యాసంగి సీజన్ ప్రారంభంలో ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులను ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా వేసి, కోడ్ ముగిసిన తరువాత కూడా ఇప్పటివరకు విడుదల చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే రైతు భరోసా నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వాలని, గత మూడు సంవత్సరాలుగా మంజూరు చేయని కొత్త పింఛనులను అర్హులైన పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను తెలుసుకునేందుకు మార్చి 8 నుండి మార్చి 31 వరకు "ఇంటింటికి సీపీఎం" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శివర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, శంకర్ రావణ్, చౌడబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మల్ల గూడెంలో చౌక ధర దుకాణం ఏర్పాటు.

రాజాపేట మార్చి 7 ప్రభాతవార్త



రాజాపేట మండలం మల్ల గూడెం గ్రామంలో తాత్కాలిక చౌక ధర దుకాణం ప్రారంభమైంది. శనివారం లబ్ధిదారులు ప్రజలు అవసరమైన 50 బస్తాల బియ్యాన్ని స్వయంగా పాముకుంట రేషన్ దుకాణం నుండి తరలించుకున్నారు. గ్రామంలో తాత్కాలిక రేషన్ షాపు ఏర్పాటుకు సహకరించిన అధికారులకు కృషిచేసిన సర్పంచ్ జన్నపల్లి బాలరాజు రెడ్డి లకు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరణ



రాజాపేట, మార్చి 7 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట మండలం చిన్న గౌరాయపల్లి సర్పంచి భోగ లక్ష్మీనారాయణ శనివారం రాజాపేట మండలం రఘునాథపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు 26వేల విలువగల సౌండ్ సిస్టం ను మండల విద్యాధికారి చందా రమేష్, రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ల చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుకి బహూకరించారు . మండల విద్యాధికారి చందా రఘు నాథపు రం సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ లు మాట్లాడుతూ పాఠశాలకు కనీస సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో తన దాతృత్వాన్ని చాటుకున్నందుకు చిన్న గౌరాయపల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణకుప్రత్యేకంగా అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట నరసమ్మ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలకుంట్ల కవిత , ఉపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, ఎలగందుల వెంక టేష్, జూకంటి కరుణాకర్, చింతకింది శ్రీనివాస్, కీర్తి సరిత, ఇండ్ల రామచందర్ లు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



ఆలేరు, మార్చి 7, ప్రభాతవార్త :

ఆలేరు మున్సిపల్ కేంద్రం లో సంఘమిత్ర సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపీ 8వ వార్డు కౌన్సిలర్ బోట్ల సంపత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి పలువురు పిల్లల వైద్య నిపుణులు, హృదయ సంబంధిత నిపుణులు, జనరల్ ఫిజీషియన్‌లు, ఇతర వైద్యులు హాజరై ప్రజలకు వైద్య సేవలు అందించారు.రోగులకు ఈసీజీ, బీపీ, షుగర్, రక్త పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు అందించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. బోట్ల సంపత్ మాట్లాడుతూ. సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో విద్య ఉపాధి వైద్యం అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రజల కోసం మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. సంఘమిత్ర సేవా సమితి కార్యక్రమాలకు ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తోందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సంఘమిత్ర సేవా సమితి జిల్లా ఆర్గనైజర్ కంతుల శంకర్, చాణక్య, మొదటి వార్డు కౌన్సిలర్ పాకాల మోనిక హరీష్, పాషికంటి సంపత్, జుకంటి సంపత్, జెట్టా నీరజ, బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, పసుపునూరి వీరేశం, వడ్డెమన్ నరేందర్, బాబ్బులు పాల్గొన్నారు.

## మహిళ అభివృద్దే దేశాభివృద్ధికి నాంది:

రాజాపేట మార్చి 7 ప్రభాతవార్త



మహిళ అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యపడుతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కే.నాగవేణి తో పాటు మహిళా ఉద్యోగులను ఘనంగా సత్కార జరిగింది. ఈ సందర్భంగా బీసీ నేత మాట్లాడుతూ స్త్రీ జాతి ఉద్ధరణ కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా వాటి అమలులో కొంత అలసత్వం కొనసాగడం తగదన్నారు. స్త్రీ,పురుష సమానత్వం కోసం ప్రభుత్వాలతోపాటు పౌర సమాజం కూడా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. స్త్రీలపై దోపిడి, పీడన, అణిచివేత,వివక్షత లేని సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడాలన్నారు . ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ అడిషనల్ పిడి సురేష్, తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఎంపీ ఓ కిషన్, ఎం ఈ ఎఫ్ జిల్లా నాయకులు ఇంజ మహేష్, మహిళ ఉద్యోగులు కే .సురేఖ, కే. సరస్వతి, వి. ఉపేంద్ర, జి .కవిత, వరిమడ్ల ఉపేంద్ర, ఉమ, మంగమ్మ, కార్యాలయ ఉద్యోగులు విజయ్ కుమార్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## వాగులు లేని సగం కంటే ఎక్కువ గ్రామాలకు ఇసుక ఎట్లా

రాజాపేట, మార్చి 7 ప్రభాతవా

రాజాపేట మండలంలో వాగులున్న పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీలు ఇసుక రవాణాపై నిషేధిత తీర్మానాలు చేయడంతో వాగులు లేని గ్రామాల లో అభివృద్ధి, నిర్మాణం పనులకు ఆటంకాలు మొదలయ్యాయి. మండలంలో 11 గ్రామాల పరిధిలో వాగులు ఉండగా 14 గ్రామాలకు వాగులు లేవు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నూతన పాలకవర్గం గ్రామసభల్లో ఇసుక రవాణా పై తీర్మానాలు చేశారు. కేవలం తమ గ్రామాలకు మాత్రమే ఇసుక రవాణా చేసుకోవాలని ఇతర గ్రామాలకు ఎలాంటి అనుమతులు ఉండవని నిర్ణయించారు. అట్టి తీర్మానాలను సంబంధిత అధికారులకు అందజేశారు. దీంతో ఇసుక వాగులు లేని 14 గ్రామపంచాయతీలలో ప్రభుత్వ ప్రైవేటు నిర్మాణాలకు అడ్డంకి మొదలైంది. దీంతో ఇసుక అనుమతి కోసం 14 గ్రామపంచాయతీలలోని ప్రజలు రెవెన్యూ కార్యాలయంకు వచ్చి నిరాశతో వెను తిరుగుతున్నారు. పరిస్థితి విషమించక ముందే, దొంగ దారిలో ఇసుక రవాణా కు అవకాశం కల్పించకుండా అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని వాగులు లేని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కుక్కలు పట్టుకు పోతున్నరు.... మరి కోతులు ఎప్పుడో ?

రాజాపేట, మార్చి 7 ప్రభాతవార్త



గ్రామాలలో కుక్కల బెడద కోతుల సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నది. దారి వెంట వేగంగా పరిగెత్తుతున్న కుక్కలతో వాహనదారులు పలువురు నిత్యం కిందపడుతూ ప్రమాదానికి గురవుతున్నారు. గమనించిన గ్రామస్తులు గ్రామపంచాయతీ గ్రామసభలలో సమస్యను పాలకవర్గానికి తెలపడంతో కుక్కలను పట్టుకెళ్ళి వేరే దగ్గర విడిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా శనివారం ఉదయం రాజపేట లో కుక్కలను పట్టుకెళ్ళి వాహనంలో తరలించారు. పెంపుడు కుక్కలు ఉంటే వాటిని ఇంటిలోనే సురక్షితంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. మరి కోతులను ఎప్పుడు పట్టుకెళ్తారో ఆ సమస్య కూడా తీర్చాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## రాజాపేట ఎమ్మార్సిలో ఉపాధ్యాయ సంఘాల సమన్వయ సమావేశం.

. రాజాపేట, మార్చి 7 ప్రభాతవార్త

రాజాపేటలోని స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం లో మండల ఉపాధ్యాయ సంఘాల సమావేశం విద్యార్థికారి చందా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం 2026 27లో ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు ను పెంచటానికి ఉపాధ్యాయ సంఘాలు సహకరించాలని , సంఘాలు అన్ని ఉపాధ్యాయులతో కలసి వేసవి సెలవుల కంటే ముందే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. అలాగే బడిబాట కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గ సభ్యుల సహకారం తీసుకోవాలని నిర్ణయించారు. దీనికై ఉపాధ్యాయులు , సర్పంచ్ లతో కలిసి ఒక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రఘునాథపూర్ కాంప్లెక్స్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్ పాల్గొని తగిన సూచనలు చేశారు. పి ఆర్ టి యు నుండి ఎస్ . సుబ్బరాజు, జి . బాలరాజు తపస్ ( టి యు పి ఎస్ ) నుండి డి. జానయ్య, పి . సత్యానంద్ యు టి ఎఫ్ నుండి ఎస్ . మధుసూదన్, జె . మహేందర్ లు పాల్గొన్నారు.

# విద్య ప్రతి వ్యక్తిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది

**తుంగతుర్తి. మార్చి 7. (ప్రభాత వార్త)**

ప్రతి వ్యక్తి జీవితాన్ని మారుస్తూ ఉన్నత స్థానానికి చేర్చే గొప్ప సాధనమని తహసిల్దార్ దయానందం అభిప్రాయపడ్డారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడుతూ. చదువు ద్వారా జ్ఞానం పెంపొందించుకొని సమాజంలో గౌరవం సంపాదించవచ్చని పేర్కొన్నారు. కష్టపడి చదివి మంచి లక్ష్యాలను సాధిస్తే భవిష్యత్తు బంగారంగా మారుతుందని విద్యార్థులకు సూచించారు. చదువుతో మనిషి వ్యక్తిత్వం వికసించడమే కాకుండా సమాజాభివృద్ధికి బలమైన పునాది పడుతుందనీ, విద్య ఉన్నచోట అవగాహన ఉంటుందని, అవగాహన ఉన్నచోట అభివృద్ధి జరుగుతుందని అన్నారు. విద్య మనిషికి కేవలం ఉద్యోగ అవకాశాల కోసమే కాదని మంచిని చెడును గుర్తించే వివేకాన్ని కూడా ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పి ఆర్ ఆర్ పౌండేషన్ చైర్మన్ చలం పాండురంగరావు ను



అభినందించారు. అనంతరం ఎస్సై క్రాంతి కుమార్,పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు లు మాట్లాడుతూ... విద్యతోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని విద్య మనిషిని అంధకారంలో నుంచి వెలుగు వైపు నడిపించే మార్గదర్శి అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జి రాజారామ్, నల్ల రాజు సతీష్ కుమార్, కోట రామస్వామి , మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు భాస్కర్, యాకయ్య, రాజన్న వసంత ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్య ప్రతి వ్యక్తిని ఉన్నత స్థానంలో నిలబెడుతుంది

**తుంగతుర్తి. మార్చి 7. (ప్రభాత వార్త)**

ప్రతి వ్యక్తి జీవితాన్ని మారుస్తూ ఉన్నత స్థానానికి చేర్చే గొప్ప సాధనమని తహసిల్దార్ దయానందం అభిప్రాయపడ్డారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ పాఠశాలలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మినిట్ రివిజన్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడుతూ. చదువు ద్వారా జ్ఞానం పెంపొందించుకొని సమాజంలో గౌరవం సంపాదించవచ్చని పేర్కొన్నారు. కష్టపడి చదివి మంచి లక్ష్యాలను సాధిస్తే భవిష్యత్తు బంగారంగా మారుతుందని విద్యార్థులకు సూచించారు. చదువుతో మనిషి వ్యక్తిత్వం వికసించడమే కాకుండా సమాజాభివృద్ధికి బలమైన పునాది పడుతుందనీ, విద్య ఉన్నచోట అవగాహన ఉంటుందని, అవగాహన ఉన్నచోట అభివృద్ధి జరుగుతుందని అన్నారు. విద్య మనిషికి కేవలం ఉద్యోగ అవకాశాల కోసమే కాదని మంచిని చెడును గుర్తించే వివేకాన్ని కూడా ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పి ఆర్ ఆర్ పౌండేషన్ చైర్మన్ చలం పాండురంగరావు ను అభినందించారు. అనంతరం ఎస్సై క్రాంతి కుమార్,పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారావు లు మాట్లాడుతూ... విద్యతోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని విద్య మనిషిని అంధకారంలో నుంచి వెలుగు వైపు నడిపించే మార్గదర్శి అని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జి రాజారామ్, నల్ల రాజు సతీష్ కుమార్, కోట రామస్వామి , మనోజ్ కుమార్, ఉపాధ్యాయులు భాస్కర్, యాకయ్య, రాజన్న వసంత ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రత కార్యక్రమం

**జాజిరెడ్డిగూడెం, మార్చి 07 (ప్రభాత వార్త)**

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం అర్వపల్లి గ్రామపంచాయతీలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, ఉప సర్పంచ్ మామిడి శ్రీనివాస్ ముదిరాజు ఆధ్వర్యంలో వార్డు సభ్యులు సాయిని వీరస్వామి, మామిడి మల్లేష్, లింగంపల్లి యశోదలు గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గ్రామపంచాయతీ పరిసర ప్రాంతాలను



శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరాబోయిన మహారాజు, లింగంపల్లి సైదులు, గుగ్గిల వేణు, తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి బింగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాయల రవన్న వర్ధంతి సదస్సును జయప్రదం చేయాలి



**తుంగతుర్తి . మార్చి 7. (ప్రభాత వార్త)**

సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 10 వ తేదీన జరిగే రాయల రవన్న పదవ వర్ధంతి సందర్భంగా జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవిశ్రాంత ,నిరంతర అధ్యయన శీలి ఆచరణ వాది కామ్రేడ్ రాయల రవన్న అని అన్నారు. భారత విప్లవోద్యమ లో అతివాద ,మితవాద ,అవకాశవాద రాజకీయాలను ఎదిరిస్తూ విప్లవ పంద కొరకు నిరంతరం శ్రమించి భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా విప్లవ పందాలు నిర్దేశించిన కామ్రేడ్ రాయల రవన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గొడ్డలి నరసయ్య ,నాయకులు పెరుమాళ్ళ భాస్కర్ , వీర్జాల ప్రసాద్, బరపటి వెంకన్న ,ఉబ్బని జ్ఞాన సుందర్ వీర్జాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పల్లేటి లక్ష్మణ్ మాదిగ.



**.సూర్యాపేట టౌన్, మార్చి 07, ప్రభాతవార్త**

:ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా పల్లేటి లక్ష్మణ్ మాదిగ నియమితులయ్యారు. జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ తెలంగాణ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చింత బాబు మాదిగ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు పల్లేటి లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు, మాదిగ హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, హుజూర్నగర్, నియోజకవర్గాల్లో ఎమ్మార్పీఎస్ బలోపేతమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ, రావూరి విజయభాస్కర్ మాదిగ, రాష్ట్ర నాయకులు దుబ్బ రమేష్ మాదిగ, పిడమర్తి వెంకటనారాయణ మాదిగ, ఈర్మయ్య మాదిగ,జలగం స్టాలిన్ మాదిగ, క్రాంతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



# మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**తిరుమలగిరి మార్చి 7 ప్రభాతవార్త.**



99రోజుల కార్యక్రమం భాగంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం నాడు రెండో వార్డ్ లో ఉన్నటువంటి మురికి కాలువలను క్లీన్ చేయడం మరియు బ్లీచింగ్ చేయించి పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది తడి ,పొడి చెత్త పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘునందన్ రెడ్డి రెండో వార్డ్ కౌన్సిలర్ జక్కుల రమేష్ , వార్డు సభ్యులు ,మున్సిపల్ శోభ సోమయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల,సంకల్పంతో ముందుకు రావాలి

**సూర్యాపేట, మార్చి 07, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్భంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు జిల్లా లోని మహిళలందరికీ జిల్లా పోలీస్ శాఖ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సంధార్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళలకు గౌరవం మరియు సమాన అవకాశాలు లభించే సమాజంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. నేటి తరం మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, క్రీడలు, రాజకీయ రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో మరింత మంది మహిళలు ఆత్మవిశ్వాసం, పట్టుదల మరియు సంకల్పంతో ముందుకు రావాలని ఆకాంక్షి ంచారు. మహిళల భద్రత మరియు రక్షణ విషయంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. మహిళలపై జరిగే నేరాలను అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు మరియు గ్రామాల్లో షీ టీమ్, కళ జాత బృందం ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలు తమ హక్కులు, చట్టాలు మరియు భద్రతకు సంబంధించిన సేవలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్పీ సూచించారు. ప్రతి మహిళా తన హక్కులపై అవగాహన పెంపొందించుకుని ధైర్యంగా ముందుకు సాగుతూ తన లక్ష్యాలను సాధించాలని ఎస్పీ గారు పిలుపునిచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్



**జాజిరెడ్డిగూడెం, మార్చి 07 (ప్రభాత వార్త)**

:జాజిరెడ్డిగూడెం మండల కేంద్రం అర్వపల్లి లోని శ్రీరామ ఫంక్షన్ హాల్లో జరిగిన సాయిని రవి కుమారుడు గణేష్ – వీణల వివాహ వేడుకకు జిల్లా బీఆర్ఎస్ నాయకుడు,మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయిని యాగనందం, భైరబోయిన పెద్దయ్య, భైరబోయిన వెంకన్న, బింగి సాయి, పలువురు పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## యూరియా గురించి ఆందోళన అక్కర్లేదు

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 7 ప్రభాతవాజ్తిల్లాలో**

సరిపడా యూరియా అందుబాటులో ఉంటుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ అధికారి వెంకట రమణ రెడ్డి వివరించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి సరిపడా యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాకు రోజుకు సుమారు 500 టన్నుల యూరియా వస్తోందని, నిల్వలకు ఎలాంటి కొరత లేదని భరోసా ఇచ్చారు. జిల్లాలోని మిగతా మండలాలు అనగా ఆలేరు, గుండాల, మోత్కూర్, బొమ్మలరామారం, అడ్డగూడూరు తదితర మండలాలలో యూరియా అవసరం అయిపోయింది. కాబట్టి ప్రస్తుతం జిల్లాలో ఉన్న యూరియా నిల్వలు అవసరమున్న మనలాంటి మండలాలకి కేటాయిస్తమని అన్నారు. మండలానికి యూరియా ప్రతిరోజు వస్తుందని, రోజు 20 నుండి 60 టన్నుల యూరియా అందుబాటులో ఉంటుందని రైతులకు భరోసా ఇచ్చారు మరియు ఈ కింది వివరాలు రైతులకు వివరించారు.

**మితమైన వినియోగం:**

శాస్త్రీయంగా ఎకరానికి 2 నుండి 2.5 బస్తాల యూరియా సరిపోతుంది. కానీ కొందరు రైతులు అధికంగా వాడుతూ భూసారాన్ని దెబ్బతీస్తున్నారు.



యాప్ ద్వారా భూమి విస్తీర్ణాన్ని బట్టి కోటా కేటాయించి ఈ వినియోగాన్ని నియంత్రిస్తారు.

**రైతులకు కలిగే సౌకర్యాలువాలంటీర్ల సహాయం:**

చదువుకోని రైతుల కోసం ప్రతి సొసైటీ మరియు డీలర్ షాపుల వద్ద వాలంటీర్లు అందుబాటులో ఉండి బుకింగ్ చేయడంలో సహాయం చేస్తారు.

**స్థానిక కొనుగోలు:**

రైతులు తమ సొంత మండలంలోని డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేసేలా నిబంధనలు ఉన్నాయి.మొత్తంగా, దళారీ వ్యవస్థను రూపుమాపి, ప్రతి రైతుకు సకాలంలో యూరియా అందించడమే లక్ష      ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని బి.పూజ , సింగిల్ విండో సీఈఓ శేఖర్, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణ పరిశీలిస్తున్న సూర్యాపేట ఆర్డీవో

**తిరుమలగిరి మార్చ్ 7 ప్రభాత వార్త.**



తిరుమలగిరి మండలంలోని నందపురం గ్రామానికి దేవాదుల ప్రాజెక్టులో నుంచి సాగునీరందించాలని ఉద్దేశంతో సూర్యాపేట ఆర్డిఓ వేణు మాధవరావు భూసేకరణ కోసం భూములను పరిశీలించారు. దేవాదుల కాలువ ప్రాజెక్టు కోసం తిరుమలగిరి మండలంలోని నందపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిప్రసాద్ ఇరిగేషన్ ఏ ఇ శ్రీకాంత్, ఆర్ఐ జార్జి రెడ్డి, సర్వేయర్ అలెన్ జోసెఫ్, జిపిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తానేదారుపల్లి వద్ద బస్సులు నిలపాలి

**గుర్రంపోడు, మార్చి 7,ప్రభాతవార్త**

:మండలంలోని తానేదార్ పల్లి స్టేజి వద్ద ఎక్స్ ప్రెస్, ఎలక్ట్రిక్ బస్సులు నిలపాలని మండలంలోని పలు గ్రామాల సర్పంచులు నల్లగొండ డిపో మేనేజర్ కు శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వడిత్య రజిత జవహర్ లాల్, కంచర్ల యాదమ్మ, వడ్లమాల పుష్పలత, రామాంజనేయులు ఉన్నారు.

## ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధి



**పెద్దవూర మార్చి 7 ప్రభాతవార్త**

గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్ అన్నారు. శనివారం చింతపల్లి గ్రామపంచాయతీలో జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని వివిధ గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల అజెండాలని చర్చించారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నారు ఈ సమావేశంలో ఉప సర్పంచ్ ఎల్లయ్య యాదవ్ , వార్డ్ మెంబర్లు సుంకి రెడ్డి శ్రీలత, జటావత్ విష్ణు ప్రియ, ఆడేపు సైదులు,, భీమ్ సింగ్,కమ్మి బాలు పంచాయత్ సెక్రెటరీ శివ, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 7:**



హాలియా మున్సిపాలిటీలోని న్యూ కిడ్స్ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులై పాఠశాలలు నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు మొదలు ముఖ్య మంత్రి వరకు విద్యార్థులు ఆయా పాత్రలు పోషించి చక్కగా రాణించారు. ఆయా పాత్రలు పోషించి చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ మనాది రవీందర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించడం కోసమే పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి మాధవరెడ్డి సేవలు ఎనలేనివి

**చౌటుప్పల్, మార్చి 7ప్రభాతవార్త**



ఉమ్మడి జిల్లా అభివృద్ధికి స్వర్గీయ ఎలిమినేటి మాధవరెడ్డి చేసిన సేవలు మరువలేనివని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. శనివారం మాధవరెడ్డి వర్ధంతి పురస్కరించుకొని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గల ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాధవ రెడ్డి ప్రజా జీవితంలో ప్రజలకు అందుబాటు నుండి గ్రామాలలో అభివృద్ధి చేస్తూ భోనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నిలిపిన మహా నాయకుడు అన్నారు. చౌటుప్పల ప్రాంతాన్ని కూడా అభివృద్ధిలో ముందంజ ఉంచిన కార్య దీక్షలు అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని తెలిపినారు. కానీ, టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దానిని రద్దు చేసిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం దీనిపై స్పందిస్తూ మాధవ రెడ్డి జయంతి, వర్ధంతిని ప్రభుత్వపరంగా నిర్వహించాలని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో చౌటుప్పల మున్సిపల్ కౌన్సిలర్లు పిల్లలమర్రి మధుసూదన్, ఎండి అన్న, కొసనం రాకేష్ రెడ్డి, ఉడుగు జ్యోతి రమేష్ టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేష్, సామిడి రాఘవ రెడ్డి, తడక కోటేశ్వర్, యాట వెంకటేశం, పాశం రఘుపతి, గోవిందా చారి, గోశిక పాండు, చెరుకు అశోక్ గౌడ్ , పబ్బు శ్రీనివాస్, దాచేపల్లి శ్రీమన్నారాయణ, అంతటి కిష్టయ్య, శవగోని వెంకటేశం, చిన్న కొండూరు, ఐలయ్య ధర్మోజి గూడెం గుర్రం యాదగిరి, నేలపట్ల గుర్రం నరసింహ, శబగోని వెంకటేశం వివిధ పార్టీల నాయకులు మాజీ ఎంపీపీ వెలగ రాజశేఖర్ రెడ్డి, సింగల్ విండో వైస్ చైర్మన్ అంజయ్య గౌడ్, బిజెపి నాయకులు కంది లక్ష్మారెడ్డి, నల్ల గణేష్, రఘునందన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వాహనాల వేలంపాటలో 341000 ఆదాయం

**తుంగతుర్తి . మార్చి 7. (ప్రభాత వార్త)**



ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల క్రైమ్ కేసులు అయిన వాహనాలకు శనివారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో 15 ద్విచక్ర వాహనాలకు ఒక డీసీఎంకు వేలంపాట ధర 184500 రూపాయలు నిర్ణయించారు. వేలంపాట ద్వారా ఈ వాహనాలకు 341000 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు వీటికి జీఎస్టీ 61380 రూపాయలు కలుపుకొని మొత్తం 402380 రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎక్సైజ్ సీఐ డిటిఎఫ్ స్టీవెన్సన్ తుంగతుర్తి ఎక్సైజ్ సీఐ రజిత ఎస్సైలు మూర్తి, జయప్రకాష్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ 112 వార్డులలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**నాగార్జునసాగర్ ప్రభాతవార్త మార్చి 7**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు భాగంగా రెండవ రోజు నందికొండ మున్సిపాలిటీ ఒకటి మరియు 12 వార్డులలో చెట్ల పొదలు తొలగింపు, పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నందికొండ పురపాలక సంఘం కమిషనర్ అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులచే మాస్ గార్బేజ్ క్లీనింగ్ చేయించారు. ఒకటవ వార్డులో జరిగిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ యాడికి నాగమల్లేశ్వరి పర్యవేక్షణలో చెత్త తొలగింపు కార్యక్రమం నిర్వహించగా, 12వ వార్డులో వార్డు కౌన్సిలర్ నందికొండ మున్సిపల్ చైర్ పర్సన్ స్వర్ణ మానస సుమన్ పర్యవేక్షణలో చెత్త తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమన్, రాజగోపాల్ రెడ్డి, రమావత్ మంగత నాయక్, ఉంగరాల శ్రీను, నరసింహారెడ్డి, మరియు మున్సిపాలిటీ సిబ్బంది వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఘనంగా అంతటి విజయ్ గౌడ్ కుమార్ జన్మదిన వేడుకలు..

**సూర్యాపేట టౌన్, మార్చి 07, ప్రభాతవార్త:**



సూర్యాపేట బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త అంతటి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం వాణిజ్య భవన్ సెంటర్ వద్ద కూలి పనులకు వెళ్లే వారికి అల్పాహారం పంపిణీ చేశారు. ఆయన జ్యువలరీ షాపులో జన్మదినం సందర్భంగా పలువురు పట్టణ జ్యువెలరీ మర్చంట్స్ హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వ్యాపారులు కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలియజేశారు. స్వీట్లు పంపిణీ చేశారు.తన జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన జ్యూయలరీ మర్చంట్ అసోసియేషన్ వ్యాపారులకు, ప్రముఖులకు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు.

## స్త్రీలను గౌరవించిన చోట దేవతలు నివాసముంటారు

**మేళ్ళచెరువు మార్చి 07 ప్రభాతవార్త:**



మండలము లోని రేవూరు గ్రామములో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాల సభలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఫాతిమాబేగం మాట్లాడుతూ అమ్మగా, చెల్లిగా, భార్యగా, బిడ్డగా అన్ని బాధ్యతలను శ్రద్ధగా ఓపికగా నిర్వహించే స్త్రీలను గౌరవించినచోట దేవతలు నివాసముంటారని అన్నారు. సమాజంలో ప్రతిఒక్కరూ స్త్రీలను గౌరవించాలని కోరారు. మహిళా ఉపాధ్యాయురాళ్ళను సత్కరించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక సర్పంచ్ గుర్వయ్యయాదవ్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నాగవాసిని, సభిత, శ్రీరంగరాజు, రామలింగేశ్వరరావు, శ్రీనివాసరావు, రవి, నర్సింహారావుతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో ప్రజా పాలన ప్రగతి కార్యక్రమం

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 7, ప్రభాతవార్త :**



హుజూర్ నగర్ మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్య క్రమంలో భాగంగా కార్యా లయంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు మున్సి పల్ ఉద్యోగులు సిబ్బంది నిర్వ హించారు. కార్య క్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆవరణ మొత్తం శుభ్రం చేయడంతో పాటు, కార్యాలయంలో బూజు దులిపి, పైల మీద ఉన్న దుమ్ము ధూళి చెత్త ను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ మెరిగ అశోక్, కార్యాలయ అన్ని విభాగుల అధిపతులు సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు

## సర్వమత ప్రార్ధనలతో మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 7, ప్రభాత వార్త**



హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ పుట్టిన రోజును పురస్కరించుకొని శని వారం మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ము న్సిపల్ కౌన్సిలర్లు అందరూ కలి సి సర్వమత ప్రార్ధనలు ఏర్పాటు చేయగా క్రైస్తవ, హిందూ ముస్లిం మత పెద్దలు పాల్గొని ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ ను కౌన్సిలర్లు పూలమాలలు శాలువాలతో సత్కరించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరా వు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, శానిటేషన్, ఇంజనీరిం గ్ విభాగాల అధికారులు పాల్గొ న్నారు

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్స వేడుకలు

**హుజూర్ నగర్ క్రైమ్ ,ఫిబ్రవరి 07 ,ప్రభాతవార్త :** మగువ లేకుండా జీవకోటికి మనుగడ లేదని ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వకాలం నుండి స్త్రీలను పూజిస్తున్నారని స్త్రీని గౌరవించడం ఆనాటి నుండే ప్రారంభమైందని అది నేటికీ కొనసాగుతుందని ఆయన చెప్పారు. ఇటీవల 60 మంది జూనియర్ సివిల్ జడ్జిలుగా ఎంపిక కాగా అందులో 40 మంది మహిళలే ఉండటం మహిళా జాతికి గర్వకారణం అన్నారు. తల్లిగా, చెల్లిగా, ఇల్లాలి గా అనేక రూపాలలో స్త్రీ అందిస్తున్న సేవలు ఆ భగవంతుడు మగవారికి ప్రసాదించిన వరము లా భావించాలన్నారు. మహిళలు ఇంకా అనేక రంగాలలో రాణించి ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన్ మాట్లాడుతూ గృహిణి గా ఉద్యోగస్తురాలి గా రెండు రకాలుగా వ్యవహరిస్తూ సమాజంలో మహిళలు అనేక శ్రమకు గురవుతున్నారు. ఇంటి పనులు చక్కబెట్టడం, ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడంలో రెండు స్థాయిలలో కూడా మహిళలు తమ సత్తాను చాటటం కేవలం మహిళకే సాధ్యమన్నారు. కుటుంబాన్ని పెంపొందించుకోవడం కోసం తన సంతాన శ్రేయస్సు కోసం మహిళ తన ఆరోగ్య శారీరక అనారోగ్యాలకు గురవుతున్నప్పటికీ కుటుంబ శ్రేయస్సును



ఉద్యోగ బాధ్యతను మర్చిపోకుండా సమర్థంగా నిర్వహించడం మహిళలకు గర్వకారణం అన్నారు. ఈ సందర్భంగా మహిళా న్యాయమూర్తి ఆయేషా సరీన్, సిడిపిఓ శ్రీలిఖిత లను న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎమ్మెస్ రాఘవరావు, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, ఎంవి నరసింహారావు, నాగూర్ భాష, పెండెం సాయిరాం, షేక్ లతీఫ్, ఏ జి పి సురేష్ నాయక్, సిడిపిఓ తేజస్విని, మండల న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది అనిత, అంగన్వాడీ టీచర్లు, పారాలీగల్ వాలంటీర్లు, పోలీస్, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు చైతన్య వంతంతో అభివృద్ధి వైపు అడుగు వేయాలి

### జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరినా



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 07, ప్రభాతవార్త :** సమాజంలో మహిళలు చైతన్యవంతమైన స్పూర్తి తో సమాజాభివృద్ధి వైపు అడుగు వేయాలని హుజూర్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరినా పిలుపునిచ్చారు. శని వారం పట్టణంలోని జీవీపీ ఫంక్షన్ హాల్ లో మున్సిపల్ మహిళా కౌన్సిలర్లు అట్లూరి మంజుల, దొంతి రెడ్డి పద్మ, కోలా ఉదయభాను, అమరబోయిన ఊహ, కల్వకుంట్ల మాధవి ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా న్యాయమూర్తి అయేషా సరిన, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక తహసిల్దార్ బండ కవిత, ఎంపీ డి ఓ లావణ్యలకు ఆత్మీయ సన్మానం నిర్వహించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి అయేషా సరినా మాట్లాడుతూ భారత రాజ్యాం గంలో మహిళలకు ప్రత్యేక చట్టాలు రక్షణగా ఉన్నాయని అన్నారు మహిళలకు సమాన న్యాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపుని చ్చారు. ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలలో పని చేస్తున్న మహిళలకు వేధింపుల కు గురైతే రాజ్యాంగంలోని చట్టాలను ఉపయోగించుకొని రక్షణ పొందాలని కోరారు. విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలలో మహిళలు ముందుండాలని అన్నారు. కుటుంబ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమ ని అన్నారు ఎంతోమంది మహి ళలు రాజ కీయాలలో తనదైన ముద్ర వేసి ప్రతిభను చాటుతు న్నారని అభినందించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ రావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి, కమిషనర్ శ్రీనివాస్ కౌన్సిలర్లు, జ్యోతి, లలిత, నాగలక్ష్మి, కామేశ్వరి, ధనమ్మ, సావిత్రి, భద్రమ్మ, సుజాత, కోతి సంపత్ రెడ్డి వెంకట రెడ్డి, కవిత, సంధ్య, బాబు రావు, సతీషు, విజయ, ప్రసాద్, చంద్రశేఖర్ పాల్గొన్నా రు.

## కౌన్సిలర్ అట్లూరి మంజులకు మహిళా దినోత్సవ సన్మానం



**హుజూర్ నగర్ టౌన్, మార్చి 7, ప్రభాతవార్త** హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ప 23వ వార్డు లో గల ఉత్తమ్ పద్మావతి నగర్ కు చెందిన మహిళలు జాతీయ మహిళా దినోత్సవం పురస్కరిం చుకొని 23 వ వార్డు కౌన్సిలర్ అట్లూరి మంజులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అట్లూరి మంజుల మాట్లా డుతూ నేడు ప్రపంచం లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కొని యాడారు. మహిళమణులంద రికీ మహిళా దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. 23వ వార్డు ను ఆదర్శవార్డు గా అభివృద్ధి చేసి తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## జాన్ పహాడ్ గ్రామంలో ప్రగతి ప్రణాళికలో భాగంగా శుభ్రత కార్యక్రమం

**పాలకీడు మార్చి 07, ప్రభాతవార్త** పాలకీడు మండలం లోని జాన్ పహాడ్



గ్రామ పంచాయతీలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జాన్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రంలో, సర్పంచ్ కెలావత్ కవిత కిరణ్, గ్రామపంచాయతీ సిబ్బందితో, పాఠశాలలోని చెత్త, చెదారం విధులను శుభ్రం చేయించారు. ఇట్టి కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ కిరణ్, గ్రామ పంచాయతీ సిబ్బంది శేఖర్, పిచ్చయ్య, వెంకటి పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

### ప్రిన్సిపాల్ ఎస్ రామారావు

**హుజూర్ నగర్ టౌన్, మార్చి 7, ప్రభాత వార్త :** బాలికలను, మహిళలను అన్ని రంగాల్లో రాణించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందిం చాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు అన్నారు. శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంత ర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భం గా మహిళా అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బందిని సన్మా నించి అనంతరం ఆయన మాట్లాడుతూ సృష్టిలో స్త్రీ యొ క్క గొప్పతనం ఎంతో ఉందని తల్లిగా, తోబుట్టుగా, ఇల్లాలిగా మహిళ కుటుంబ సమాజాభి వృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. బాలిక విద్య ను ప్రతి ఒక్కరూ ప్రోత్స హించి చదువుతో పాటు సమాజంలో రాణించే విధంగా కృషి చేయాల న్నారు. ఈ కార్య క్రమంలో అధ్యాపకులు ఎస్ సునంద, ఎస్ ప్రియాంక, బి శ్రీనివాస్, ఎస్ బాలరాజు, డాక్టర్ డి. నగేష్, డాక్టర్ జే వెంకటేశ్వ ర్లు, బి నాగార్జున, లక్ష్మీనారా యణ క్రాంతి కుమార్ మాలతి శ్రీనివాస్, నిఖిల్ వర్మ, ఆర్ మట్ట య్య యోగేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం

కలెక్టర్
అనురాగ్ జయంతి
గ్రామం నుంచి జిల్లా వరకు కార్యాచరణ ప్రణాళిక
అమలుపారిశుధ్యం, సంక్షేమ పథకాలు, ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి
జిల్లాలో పకడ్బందీగా ప్రజాపాలన ,ప్రగతి ప్రణాళిక అమలు
కలెక్టర్ అనురాగ్



యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా ఉదయాదిత్య భవన్ లో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికపై ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల పాటు చేపట్టనున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి కార్యక్రమం అమలుకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలు, మండలాలు, నియోజకవర్గాలు మరియు జిల్లా స్థాయిలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, మున్సిపాలిటీలు, మండల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఫైళ్ల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. వైద్య, ఆరోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో పాటు త్వరలో ప్రారంభమయ్యే ధాన్యం కొనుగోలు సీజన్ సజావుగా సాగేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇటీవల ఎన్నికైన మున్సిపల్ చైర్‌పర్సన్లు, కార్పొరేటర్లు, సర్పంచులు ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడానికి వారికి ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఐక్యతే సమాజ అభివృద్ధికి బలమైన ఆధారం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా ఉద్యోగులతో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. మార్చి 8న జరుపుకునే మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 5, 6, 7 తేదీలలో జిల్లా కేంద్రంలో మహిళా ఉద్యోగుల కోసం ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మార్చి 7న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నిర్వహించిన ఆటలు, పాటల పోటీలలో విజయం సాధించిన మహిళా ఉద్యోగులకు జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జయమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సమాన హక్కులు సాధించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలకు తగిన గౌరవం, అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజాన్ని నిర్మించే గొప్ప శక్తి మహిళలదేనని అన్నారు. మహిళలు అభద్రత భావాన్ని విడిచిపెట్టి ధైర్యంగా ముందుకు రావాలని, అన్ని రంగాలలో తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. రాష్ట్రంలో మహిళలు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలలో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళల



ప్రతిభను వెలికితీసేలా నిర్వహించిన ఈ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, టీజీవో జిల్లా ఉపాధ్యక్షులు అంబిక ,కార్యదర్శి చైతన్య, టిఎన్జీవో కార్యదర్శి ఖదీర్, ట్రెజరరీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# నిషేధిత భూములపై తప్పుడు ప్రచారం నమ్మొద్దు

సెక్షన్ 22ఏ ప్రకారం నిషేధిత జాబితా యథాతథంగా కొనసాగింపు
భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:జిల్లాలో నిషేధిత భూములు, నిషేధిత జాబితాలో ఉన్న ఇండ్లపై కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి అన్నారు. ఇటీవలి కాలంలో కొన్ని వాట్సాప్ గ్రూపులలో ఈ విషయంపై దుష్ప్రచారం జరుగుతోందని గుర్తించిన అధికారులు ప్రజలకు స్పష్టీకరణ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని సెక్షన్ 22ఏ కింద ఇప్పటికే ప్రకటించబడిన నిషేధిత భూముల జాబితానే ప్రస్తుతం కొనసాగుతున్నదని ఆర్డీవో తెలిపారు. ఇది కొత్తగా తీసుకున్న నిర్ణయం కాదని, గతం నుంచే అమలులో ఉన్న విధానమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములు, చెరువు శికం భూములు, దేవాదాయ శాఖ భూములు, వక్ఫ్ భూములు, భూదాన్ భూములు, సీలింగ్ భూములు వంటి భూములు ఈ నిషేధిత జాబితాలో ఉంటాయని వివరించారు. అదేవిధంగా రహదారులు, రైల్వే మార్గాలు, నీటి పారుదల ప్రాజెక్టులు, కాలువలు, బలహీన వర్గాల గృహ స్థలాలు, రెండు పడకగదుల ఇండ్ల కోసం సేకరించిన భూములు కూడా ఈ జాబితాలో భాగమేనన్నారు. స్వాతంత్రం తర్వాత భూమిలేని నిరుపేదలకు ప్రభుత్వం కేటాయించిన లావుని పట్టా భూములు వారికి ,వారి వారసులకు మాత్రమే చెందాలనే ఉద్దేశంతో వాటి కొనుగోలు, అమ్మకాలు చట్టపరంగా నిషేధించబడ్డాయని చెప్పారు. అందుకే ఆ భూములను ప్రొహిబిటెడ్ ప్రాపర్టీ జాబితాలో చేర్చినట్లు తెలిపారు. ఇలాంటి భూములు గతం నుంచే నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు కావాలని ప్రజల్లో అనుమానాలు, భయాందోళనలు కలిగించేలా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆర్డీవో పేర్కొన్నారు. అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని, అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు. వాట్సాప్ గ్రూపులు, సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆర్డీవో స్పష్టం చేశారు.

## పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి

రామన్నపేట, మార్చి 7 ప్రభాతవార్త:



పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వారి వేతనాలు నేరుగా ప్రభుత్వమే వారి బ్యాంకు అకౌంట్ ద్వారా అందించాలని నెలల తరబడి పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ !!వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రాము ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామన్నపేట మండల గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ !!వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం మండల పంచాయతీ అధికారి రఫుఫ్ అలీకి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం స్థానిక సుభాష్ సెంటర్లో ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గత సంవత్సరం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల జీవితాలతో ఆటలాడుతోందని, నెలలు తరబడి పనిచేసిన గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు అందకపోవడంతో ఇల్లు గడవని పరిస్థితి నెలకొంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లించాలని వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, మండల వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి కార్యదర్శులకు, సర్పంచ్ లకు సూచనలు చేయాలని ఆన్లైన్ చేయని కార్మికుల పేర్లను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి జీతాలు అంది ఇవ్వాలని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే మరో సమ్మె జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగె సోములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బందేల భిక్షం, మేడి రామచంద్రం మంచాల రేణుక నల్ల సుగుణమ్మ మంటే నాగరాజు మంటి అంజయ్య పుట్ట నాగరాజు ఉక్కుర్తి లచ్చమ్మ జయమ్మ కొమ్ము కవిత బల్లుగురు చందన శంకరమ్మ రాధ తదితరులు పాల్గొన్నారు

## నేడు పూర్ణగిరి లక్ష్మీనరసింహా స్వామి కళ్యాణ మహోత్సవం

భువనగిరి రూరల్ మార్చి 7 ప్రభాతవార్త



భువనగిరి మండలం నమాత్ పల్లి గ్రామంలో గల శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్షీ మ్రనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు గిరి ప్రదర్శన, స్వామి అమ్మవార్ల కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ చైర్మన్ రావి సురేందర్ రెడ్డి తెలిపారు. ప్రధానంగా ఈ కొండపై స్వామివారు స్వయంభువుగా వెలిశారని, కొండపై స్వామివారి పాదముద్రలు ఉండడం వాటిలో నిరంతరం ఉండే జలాన్ని తీర్థంగా స్వీకరించిన భక్తులు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవిస్తారని భక్తులు విశ్వాసం. కళ్యాణం అనంతరం స్వామివారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణలో భక్తులు, గ్రామ ప్రజలు హాజరై స్వామి వారి కృపను పొందాలని కోరారు.

## 9న అన్ని జిల్లా కలెక్టర్ల కు వినతిపత్రాలు అందచేయాలి



**మోటకొండూర్, మార్చి 07, ప్రభాత వార్త:**

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు. మేడి పాపయ్య. మాదిగ. ఆదేశానుసారం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర. ఏళ్లు అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీలకు ఇచ్చిన హామీలను. నెరవేర్చడం లో విఫలం కావడంతో వాటి అమలు కొరకు ఉద్యమించాలని ఎమ్మార్పీఎస్ ఆలేరు నియోజకవర్గం ఇంచార్జ్ బొట్ల శ్రీనివాస్ మాదిగ రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు మాదిగ . ఈ నెల మార్చి 30 హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద భారీ నిరాహార దీక్ష ఈ నెల మార్చి 9న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు సంక్షేమ పథకాల అమలుకై మెమోరాండం ఇవ్వనున్నట్లు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో కరపత్రాలు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, మండల ప్రధాన కార్యదర్శి బొట్ల పరమేష్, మండల కార్యదర్శి పేరుపాక పరుశరాములు. మండల ఉపాధ్యక్షులు బొట్ల విట్టల్, యువసేన ఉపాధ్యక్షులు కొల్లూరు మధు, పారిశుద్ధ కార్మికులు బోగారం బిక్షపతి, బాబు, ఆత్మరావ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**తుర్కపల్లి ,మార్చి 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి, ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో పారిశుధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పరిశుభ్రంగా ఉండే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బొల్లారం నరసింహ, వార్డు సభ్యులు నల్లరాజు ధ్యాన బోయిన రాణి పోషాలు ఆశా వర్కర్ భాగ్యమ్మ పాఠశాల ఉపాధ్యాయులు ,కారోబార్ ఎరుకల స్వామి గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**తుర్కపల్లి ,మార్చి 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కర్రె మాధవి కరుణాకర్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకము ద్వారా 10 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దార మహేందర్, ఉపసర్పంచ్ ఆరుట్ల ఉదయ్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల శ్రీనివాస్, వార్డు సభ్యులు కొండపాక మహేష్ రాగుల మల్లేష్ ,పల్లెపాటి అనిల్ గుంటి లావణ్య ,కర్రె ఉపేందర్ గౌడ్ నారా నరసింహులు గౌడ్ ,గ్రామస్తులు పాల్గొన్నారు

## గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్

**తుర్కపల్లి ,మార్చి 7 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామ మాజీ సర్పంచ్ అనుముల వెంకటరెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ల పరమేష్ యాదవ్, జెల్ల వెంకటేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సాప అశోక్, కనకయ్య ,యాదగిరి ,బాలరాజు చందు ,సంజీవరెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

## మహిళా విద్యతోనే సమాజానికి మేలు



**.. కోదాడ, మార్చి 7, ప్రభాతవార్త :**

మహిళా విద్యతోనే సమాజానికి మేలు జరుగుతుందని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కోదాడ కోర్టులో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. ముఖ్యంగా భారతదేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వంటి వారు దేశాన్ని శక్తివంతంగా మారుస్తున్నారని పేర్కొన్నారు. చట్టసభలు, సైనిక మరియు న్యాయ వ్యవస్థల్లో మహిళలకు సమాన వాటా లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్. రామకృష్ణ, మహిళా ప్రతినిధి ధనలక్ష్మి, న్యాయవాదులు హేమలత, శిల్ప, కోర్టు సూపరింటెండెంట్ రజిని, సీనియర్ న్యాయవాదులు పద్మ, రంగారావు, గట్ల నరసింహారావు, శరత్ బాబు, రాజన్న, దావీదు, రామ్ రెడ్డి, గోవర్ధన్, మందా వెంకటేశ్వర్లు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## టంగుటూరులో నూతన విద్యుత్ లైన్ పనుల ప్రారంభం

**ఆలేరు, మార్చి 7, ప్రభాతవార్త :**



ఆలేరు మండలంలోని టంగుటూరు గ్రామంలో కొల్లూర్ సబ్‌స్టేషన్ నుండి గ్రామానికి నూతన విద్యుత్ లైన్ ఏర్పాటు పనులను గ్రామ సర్పంచ్ జూకంటి అనిల్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామంలో లో వోల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యల కారణంగా గ్రామ ప్రజలు మరియు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఆలేరు ఎమ్మెల్యేను మరియు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించగా వారు తక్షణమే స్పందించి సుమారు రూ.26 లక్షల వ్యయంతో నూతన ఫీడర్ మంజూరు చేసినట్లు తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ఈ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని, దీంతో గ్రామంలో విద్యుత్ లో వోల్టేజ్, ఓవర్ లోడ్ సమస్యలు తగ్గి రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ అధికారులు, లైన్ మెన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, అలాగే వివిధ పార్టీల నాయకులు ఎలగందుల వెంకటేశ్వర్లు, కల్లెపు రమేష్, నీలం రామన్న, ఎస్‌డీ జాఫర్, బండి శ్రీనివాస్, జన్నే బిక్షపతి, పూజారి కుమార్, వడ్డేపల్లి కిషన్, దాసి శంకర్, ఎలగందుల రాములు, ఇక్కిరి సహదేవ్, ఇక్కిరి శ్రీహరి, కూరాకుల మల్లికార్జున్, కందుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**మోటకొండూర్, మార్చ్ 07, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలను పోషించి అందర్నీ ఆకట్టు కున్నారు. అందులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఆరె యశశ్విత, జిల్లా పరిషత్ చైర్మన్ గా బొట్ల వరుణ్, జిల్లా కలెక్టర్ గా బొట్ల నిఖిత, జిల్లా విద్యాశాఖా ధికారిగా దొంతి భాను, విద్యార్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరిం చారు. ఈ కార్యక్రమం లో ఏ ఏ పి సి చైర్ పర్సన్ మమత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..

**కోదాడ, మార్చి 7, ప్రభాతవార్త :**




స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ మహిళా దినోత్సవ వేడుకలకు కోదాడ లోని ప్రముఖ మహిళా వైద్యురాలు, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రమీల హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు వివిధ రంగాలలో సాధించిన విజయాలను గుర్తించడానికి వారిని అభినందించడానికి మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8 వ తారీఖున జరుపుకుంటారన్నారు. ఆధునిక మహిళలు పురుషులపై ఆధారపడే అవసరం లేకుండా ముందుకు సాగుతున్నారని, ప్రతి అంశంలోనూ స్వతంత్రంగా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తున్నారన్నారు. అలాగే క్రీస్తుశకం ముందు నుంచే మహిళలు విద్యావంతులని, దేశ ప్రగతిలో మహిళలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెరుమాళ్ళపల్లి గాంధీ, డైరెక్టర్ డాక్టర్ నాగార్జున రావు, మహిళా అధ్యాపకులు స్రవంతి, పుష్పలత, లావణ్య, అరుణ, చైతన్య కమల



కుమారి, జ్యోతి, ప్రత్యూష, ఉమారాణి, చంద్రకళ, సరిత, లక్ష్మి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## తొగర్రాయిలో ఉచిత వైద్య శిబిరం..

**కోదాడ, మార్చి 7, ప్రభాతవార్త :**

పేద ప్రజల ఆరోగ్యంపై స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని తొగర్రాయి గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో యశోద హాస్పిటల్, జంపాల ఫౌండేషన్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 400 మందికి బీపీ, షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా చేసి మందులు పంపిణీ చేశారు. ఇటువంటి శిబిరాలు గ్రామీణ ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల ప్రవీణ రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అమరబోయిన ఉమామహేశ్వరి, జంపాల శ్రీనివాస్, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు, ట్రస్టు ప్రధాన కార్యదర్శి చారు గండ్ల ప్రవీణ, రాజశేఖర్, హైమావతి శ్రీనివాసరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి ప్రాజెక్టులతో రైతులకు మేలు...

**.. కోదాడ, మార్చి 7, ప్రభాతవార్త:**

తెలంగాణ నీటిపారుదల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి కృషితో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయబడుతున్నాయని డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు మండల పరిధిలో మంత్రి ఆదేశాలతో నిర్మాణమవుతున్న సాగునీటి ప్రాజెక్టులు సన్న చిన్న కారు రైతులను ఆదుకుంటున్నాయన్నారు. మండల పరిధిలో ఏర్పాటు చేస్తున్న సాగునీటి ప్రాజెక్టుల వల్ల కాపుగల్లు గ్రామం ప్రజలు సుభిక్షంగా ఉంటారని తెలిపారు. తమ గ్రామ ప్రజల తరఫున మంత్రి ఉత్తమ్ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

పీవీఆర్ శ్రీ చేతన హై స్కూల్‌లో

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం




**నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 07** నార్కెట్పల్లి పట్టణ కేంద్రంలోని పీవీఆర్ శ్రీ చేతన హై స్కూల్లో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రభుత్వంలోని వివిధ ముఖ్యమైన పదవులను ప్రతినిధులుగా నిర్వహిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాత్రలను పోషించారు. ఏర్పుల ఉష శ్రీ కలెక్టర్‌గా, ఎస్.కె. రుమైసా ప్రిన్సిపాల్‌గా, పన్నాల మాధవి హోం మంత్రిగా, ముద్దం ఇందు శ్రీ డీఈఓ (నల్గొండ)గా, ముక్కంల లహరి ఎంఈఓ (నార్కెట్‌పల్లి)గా, సామ సహస్ర రెడ్డి కలెక్టర్‌గా, యెల్లుకంటి స్వేత గవర్నర్‌గా, గంధమల్ల అక్షిత ఎంఆర్ఓ (నార్కెట్‌పల్లి)గా, ఒరుగంటి మేఘనా ముఖ్యమంత్రిగా, కన్నెబోయిన జాహ్నవి ఎంపీ (నల్గొండ)గా, ప్రజ్ఞాపురం రేణు శ్రీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా, జడల కృతిక రాష్ట్ర ఆర్థిక మంత్రిగా, చేరకు సాహితి ప్రెసిడెంట్‌గా, సమ్రీన్ ఖానం ప్రధాన మంత్రిగా, ఎం.డి. అబ్దుల్ సోహెల్ ఆర్‌జెడిగా, బంటు రాగిణి డైరెక్టర్‌గా, బొబ్బిలి కోహిని పంచాయతీ రాజ్ శాఖ ప్రతినిధిగా, అను శ్రీ కేంద్ర ఆర్థిక మంత్రిగా, జడల శాన్విక తెలంగాణ ఉప ముఖ్యమంత్రిగా, అనీ టిపుల్ కరస్పాండెంట్‌గా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా నార్కెట్‌పల్లి హైవేలో ఉన్న ట్రాఫిక్ రద్దీ సమస్య, ముఖ్యంగా నార్కెట్‌పల్లి - బ్రాహ్మణ వెల్లెమల రోడ్ మరియు హైదరాబాద్ - నల్గొండ హైవే సర్కిల్ వద్ద ఉన్న రహదారి సమస్యలపై చర్చ జరిగింది. ప్రజలు రహదారి పనులను త్వరగా పూర్తి చేసి రోడ్డు భద్రతను మెరుగుపరచాలని కోరుతూ ముఖ్యమంత్రి పాత్ర పోషించిన విద్యార్థికి వినతి పత్రం అందజేశారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి పాత్రధారి విద్యార్థి, రహదారి అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రభుత్వ వ్యవస్థ, బాధ్యతలు మరియు నాయకత్వ లక్షణాలపై అవగాహన పొందారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ పుచ్చకాయల సునీత వెంకట్ రెడ్డి విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. వివిధ నాయకుల అధికారుల పాత్రలను పోషించిన విద్యార్థులు తమ జీవితాలలో కూడా ఇంతటి ఉన్నత స్థానాలను అందుకోవడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా అన్నారు.

# అన్ని రంగాలలో మున్సిపల్ అభివృద్ధి కోసం చర్యలు

**: చైర్ పర్సన్ పందిరి గీతా రమేష్**



**చిట్యాల, మార్చి 7, ప్రభాతవార్త** ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని చిట్యాల మున్సిపల్ చైర్ పర్సన్ పందిరి గీత రమేష్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పురపాలక పరిధిలోని 4, 5వ వార్డులో స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్, కమిషనర్ దండు శ్రీను, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మి లు రెండో రోజు పనులను ప్రారంభించారు. పట్టణాల సమగ్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని చైర్మన్ పందిరి గీత పిలుపునిచ్చారు. స్పెషల్ ఆఫీసర్ రవిశంకర్ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం తోటి పారిశుద్ధ కార్మికుల చేత పట్టణ పరిశుభ్రత అభివృద్ధిపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందజేత

చిట్యాల రూరల్, మార్చి 07, ప్రభాతవార్త :






సంక్రాంతి పండుగ సందర్భంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్తంగా నిర్వహించిన క్రీడాపోటీలలో ప్రతిభ కనబర్చిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ సమావేశాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. వార్డు సభ్యుడు నాతి కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి కోట రమేష్, జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, గ్రామ సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి ముఖ్య అతిథు లుగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ యువత, విద్యార్థులు విద్యలోనే కాకుండా క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని యువత లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాల ప్రభుత్వం వెలికితీసి తగిన ప్రోత్సాహం అందించాలని కోరారు. గ్రామంలో క్రీడోత్సవాలను నిర్వ హించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో సహాయపడతాయని అన్నారు. ప్రతి సంవత్సరం క్రీడలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ఆయా సంఘాల నాయకులను అభినందించారు. గ్రామంలో ప్రతి ఏటా నిర్వహించే క్రీడలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సీపీఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతి

చిట్యాల రూరల్, మార్చి 07, ప్రభాతవార్త :





దివంగత మాజీమంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి వర్ధంతిని చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి, వెలిమినేడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యం లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గుండ్రాం పల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేష్ గౌడ్ మాధవరెడ్డి చిత్రపటానికి, వెలిమినేడు గ్రామశాఖ అధ్యక్షుడు లోడె సైదులు గౌడ్ మాధవరెడ్డి విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధికి మాధవరెడ్డి ఎం తో కృషిచేశారని కొనియాడారు. ఈకార్యక్రమంలో మిద్దెల యాదగిరి, జినుకల లింగస్వామి, ఉంగరాల సుభాష్ చంద్రబోస్, పబ్బు గోపాల్ గౌడ్, అచ్చిన యాదయ్య, బుస్సు చంద్రయ్య, మేడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కామినేని (కిమ్స్) నార్కెట్‌పల్లిలో వ్యసన విముక్తిపై ప్రత్యేక వైద్య సదస్సు

నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 07



నార్కెట్‌పల్లిలోని కామినేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (కిమ్స్)లో వ్యసనాల బారిన పడిన వారిని రక్షించడం మరియు వారికి అందించాల్సిన ఆధునిక చికిత్సా విధానాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రత్యేక వైద్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పలువురు ప్రముఖ వైద్యులు, మానసిక ఆరోగ్య నిపుణులు పాల్గొని వ్యసన విముక్తి, ఆధునిక చికిత్సా విధానాలు, మానసిక ఆరోగ్య పరిరక్షణపై విస్తృతంగా చర్చించారు. మాదక ద్రవ్యాల వ్యసనానికి దారితీసే ప్రమాద కారకాలు, హెచ్చరిక లక్షణాలు, వ్యసన విముక్తిలో వస్తున్న సరికొత్త మార్పులు, ఆధునిక మానసిక చికిత్సా విధానాలు, వ్యసనగ్రస్తుల చికిత్సలో సైకోసోషల్ ఇంటర్వెన్షన్స్ పాత్ర వంటి అంశాలపై నిపుణులు వివరించారు. అలాగే కామినేని డీఅడిక్షన్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న ప్రత్యేక సేవలు, వ్యసనం నుండి కోలుకున్న వారికి వృత్తిపరమైన పునరావాసంపై కూడా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో ప్రముఖ నిపుణులు డా. పి. స్రవంతి, డా. ఆదిత్య సుంక, డా. శ్రీకాంత్ పల్లేర్ల, గుఱ్ఱపు రాకేష్, గంగాధర్ బారెడ్డి, పి. సమ్మయ్య నాయక్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కామినేని ప్రిన్సిపాల్ డా. బాబాసాహెబ్ లక్ష్మణ్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డా. బి. రంగారావు, మెడికల్ సూపరింటెండెంట్ డా. పి.వి. రామ్ మోహన్ రావు, డీఅడిక్షన్ ఇన్‌చార్జి గుఱ్ఱపు రాకేష్, సైకియాట్రీ విభాగాధిపతి డా. విశ్వక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. మొత్తం 300 మందికి పైగా వైద్యులు, మానసిక ఆరోగ్య నిపుణులు, మెడికల్ విద్యార్థులు మరియు సిబ్బంది ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ ప్రొఫెసర్లు చైర్‌పర్సన్స్‌గా వ్యవహరించారు.

# పారిశుధ్య వారోత్సవాల సందర్భంగా గ్రామంలో శుభ్రత కార్యక్రమాలు



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 07** ప్రజా పాలనా – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పారిశుద్య వారోత్సవాలను పురస్కరించుకుని గ్రామంలో విస్తృతంగా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, పాలక మండలి సభ్యులు, పంచాయతీ సెక్రటరీ ఎండీ సుభానుద్దీన్ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు కలిసి గ్రామంలోని రహదారులు, కాలువలను శుభ్రపరిచారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుద్యంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.

# కామినేని ఆస్పత్రి నుంచి వృద్ధుడు అదృశ్యం



**నార్కెట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 07** నల్లగొండ పట్టణంలోని సుందరయ్య కాలనీకి చెందిన టంగుటూరి ఎల్లయ్య తండ్రి నరసయ్య (60) అదృశ్యమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. నరసయ్య దర్జీ వృత్తితో పాటు కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పోలీసులు,కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, నరసయ్యకు మానసిక సమస్యలు ఉండటంతో చికిత్స నిమిత్తం అతన్ని నార్కెట్‌పల్లిలోని కామినేని ఆస్పత్రికి తీసుకువచ్చారు. అయితే ఆస్పత్రిలో ఉన్న సమయంలోనే ఆయన అక్కడి నుంచి కనిపించకుండా పోయినట్లు తెలిపారు.ఈ ఘటనపై నరసయ్య కుమార్తె ఆదిమూలం మహాలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆమె ఫిర్యాదు మేరకు నార్కెట్‌పల్లి ఎస్ఐ పి. విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు వృద్ధుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మహిళలను గౌరవిస్తేనే ఆర్థిక అభివృద్ధి సాధ్యం

**భువనగిరి రూరల్ మార్చి 7 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం భువ నగిరిలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి అంగన్వాడి టీచర్లకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒకటో అదనపు జిల్లా న్యాయమూర్తి ముక్తిదా, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత లు హాజరై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ అనేక చోట్ల గృహహింస, వరకట్న వేధింపులకు బలవుతున్నారని, మహిళలపై జరిగే అన్యాయాన్ని ప్రశ్నించి తమ హక్కులను సాధించినప్పుడే నిజమైన స్వతంత్రం అని అన్నారు. ఏ కుటుంబంలో నైతే మహిళలను గౌరవిస్తారో ఆ కుటుంబం అన్ని రకాలుగా అభివృద్ధి సాధించి సమాజంలో గౌరవప్రదమైన స్థితిలో ఉంటుందని అన్నారు. ప్రతి మహిళ న్యాయపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు అవమానం జరిగితే కుటుంబ సభ్యుల సపోర్ట్ అవసరమని అన్నారు.




గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు పారా లీగల్ వాలంటీర్లు, అంగన్వాడీ టీచర్లు కౌన్సిలింగ్ ఇచ్చి మహిళా హక్కులపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జ్యోతిరావు, రేణుక, వైస్ ప్రెసిడెంట్, బార్ అసోసియేషన్ జయ, అడ్వకేట్, జయశ్రీ, దిజూది అధ్యక్షురాలు, శైలజ, సీడీపీఓ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

## జీనియస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**భువనగిరి రూరల్ మార్చి 7 ప్రభాతవార్త**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని జీనియస్ పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థినిలు మాతృమూర్తులతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళ మాతృమూర్తులు కుటుంబానికి, సమాజానికి పునాది లాంటి వారిని వారి ప్రేమ, త్యాగం సహనానికి నిలువెత్తు రూపాలని అన్నారు. స్త్రీ అమ్మగా, భార్యగా, సోదరిగా, కూతురుగా, మమతాను రాగాలు పంచి ఇంటిని, దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే శక్తి స్వరూపిణి అని అన్నారు. అనంతరం మనసుకు ఆహ్లాదాన్ని కలిగించే మ్యూజికల్ చైర్, అంత్యాక్షరి, ఆటపాటల కార్యక్రమాలు నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాతృమూర్తులు పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి స్వర్ణలత ఏవో జి రవి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు

## ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

**రామన్నపేట, మార్చి 7 ప్రభాతవార్త**



విద్యార్థులకు విద్యతోపాటు ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ప్రతిరోజు మెనూ ప్రకారంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు .విద్యార్థులకు ఉండే ఆహారం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. హాస్టల్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుని పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. హాస్టల్లో ఉన్న వంటగది డైనింగ్ రూమ్ లో విద్యార్థులు పడుకునే బెడ్డులను పరిశీలించారు. ఆయన వెంట శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి

**అడ్డగూడూరు, మార్చి 07 ప్రభాత వార్త:**



అడ్డగూడూరు రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో శనివారం రైతులకు అధునాతన సాగుపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డిపల్లి కేవీకే సీనియర్ శాస్త్రవేత్త (రిటైర్డ్) ఎస్. నర్సింహా రెడ్డి సమగ్ర వ్యవసాయం, సరైన విత్తనాల ఎంపిక, సమతుల్య ఎరువులు,పురుగుమందుల వినియోగం, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. రసాయనిక ఎరువులు తగ్గించి పశువుల పేడ, చెట్ల పదార్థాలతో ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి. పాండురంగాచారి, వ్యవసాయ విస్తరణ అధికారులు జి. దయాకర్, కె. నవనీత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి**



**భువనగిరి రూరల్ మార్చి 7 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యాచరణ లో భాగంగా శనివారం భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని 2, 7, 19, 14, 26 వార్డులలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తంగళ్ళపల్లి శ్రీవాణి, మున్సిపల్ కమిషనర్ రామలింగంలు హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ మున్సిపల్ సిబ్బంది నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.వార్డులోని సమస్యల పరిష్కరించడానికి మున్సిపల్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## గుండాల గ్రామంలో గడ్డివాములు దగ్ధం

**గుండాల, మార్చి 7 ప్రభాతవార్త :**



గుండాల మండల కేంద్రంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించి రెండు గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన అన్నేపర్తి నర్సయ్య గడ్డివాము, అలాగే కడెం యాదయ్యల గడ్డివాము పక్కపక్కనే ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి.స్థానికుల సమాచారం మేరకు ఒక్కసారిగా చెలరేగిన మంటలు కొద్ది సమయంలోనే రెండు గడ్డివాములను ఆవరించాయి. గ్రామస్తులు వెంటనే అప్రమత్తమై నీటితో మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పటికే గడ్డివాము పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో పెద్ద ఎత్తున గడ్డి నష్టం జరిగినట్లు తెలుస్తోంది.అగ్ని ప్రమాదానికి ఖచ్చితమైన కారణాలు తెలియరాలేదు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లేదా ఇతర కారణాలతో మంటలు చెలరేగి ఉండవచ్చని గ్రామస్థులు అనుమానిస్తున్నారు. సంఘటనపై స్థానిక అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.ఈ ప్రమాదంతో బాధిత రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అసెంబ్లీలో గొర్ల కాపరుల సమస్యలు చర్చించాలి

**గుండాల, మార్చి 7 ప్రభాతవార్త ;**



రాష్ట్ర శాసనసభలో గొర్రెలు, మేకల పెంపకందారుల సమస్యలను చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గుండాలలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి వంద రోజుల్లోనే గొల్ల, కురుమలకు నగదు బదిలీ ద్వారా గొర్రెల పంపిణీ ప్రారంభిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఆ వాగ్దానాలను అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు.గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం ఐదేళ్లుగా చేసిన పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం గొర్రెలు, మేకలకు నట్టల మందులు పంపిణీ చేపట్టిందని తెలిపారు.గొల్ల, కురుమల ప్రధాన సమస్యలైన గొర్రెల పంపిణీ పథకం, గొర్రెల బీమా, గొర్ల కాపరులకు ఎక్స్‌గ్రేషియాను పది లక్షల రూపాయలకు పెంపు, 50 సంవత్సరాల వయసు నుంచి వృద్ధాప్య పెన్షన్ మంజూరు, సొసైటీ ఎన్నికలు తదితర అంశాలను మార్చి 16 నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో చర్చించి బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.మార్చి 17న హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహా ధర్నాలో అధిక సంఖ్యలో వృత్తిదారులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యం

**మోత్కూరు మార్చి 07 ప్రభాతవార్త;**



పట్టణంలోని ప్రతి గల్లీ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం స్వప్న అన్నారు. ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మోత్కూరు మున్సిపాలిటీ 7వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఈ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా పట్టణంలోని పారిశుద్ధ్య సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి వార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ చెత్తాచెదారం పేరుకుపోకుండా, మురికికాలువల సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఘనగాని శైలజ తో కలిసి వార్డు కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సిబ్బంది, స్థానిక ప్రజలు కలిసి పట్టణ అభివృద్ధిపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం వార్డు వీధుల్లో ర్యాలీ నిర్వహించి పారిశుద్ధంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రభాకర్, కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## రీజియన్ మహాసభ ను విజయవంతం చేయాలి

మిర్యాలగూడ, మార్చి 7 ప్రభాతవార్త



ఈ నెల16న తిప్పర్తి మండలం మామిడాల నిర్వహించ తల పెట్టిన ఎస్సి ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నల్గొండ రీజియన్ మహా సభను జయప్రదం చేయాలని రీజియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి వెంకటరత్నం, కార్యదర్శి కడియం రమేష్ లు కోరారు. శనివారం మిర్యాలగూడ యస్.సి ఉద్యోగుల భవన్ లో డిపో అధ్యక్షులు దైద బాల అధ్యక్షతన మిర్యాలగూడ డిపో కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎస్సి ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భద్రత హక్కుల సాధన తో పాటు సభత్వ నమోదు చేపట్టనున్న సభ విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో , డిపో కార్యదర్శి భాగ్యరాజు ఉపాధ్యక్షులు మేళ్ళ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి జాయ్ మెర్సి,విజయ, డెలిగేట్ కె.పి.సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండలం టెక్స్ టైల్ పార్క్ ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.వివరాల్లోకి వెళితే బొడ్డు సత్యనారాయణ సిరిసిల్లలో చేనేత కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.మృతుడు శుక్రవారం సిరిసిల్లలో పని ముగించుకొని రాత్రి ఇంటికి వెళ్తున్న సమయంలో పద్మనగర్ గ్రామ శివారులోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో మృతిని బండికి ఎదురుగా సిద్దిపేట నుంచి సిరిసిల్ల వైపు వస్తున్న అశోక్ లేలాండ్ బండిగిళీ.08.గీరి.3312 ఢీ కొట్టింది.మృతునికి తలకు బలమైన గాయాలు కాగా అక్కడికక్కడే మరణించాడు.మృతుని భార్య బొడ్డు అన్నపూర్ణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ అశోక లేలాండ్ డ్రైవర్ కాల్వ రవి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు..

## పది విద్యార్థులకు ప్యాడ్స్,పెన్నులు పంపిణీ..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



గిఫ్ట్ ఎ స్మైల్ కార్యక్రమంలో భాగంగా కేటీఆర్ చేపట్టిన ప్యాడ్స్,పెన్నులను తంగళ్లపల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు బీఆర్ఎస్ నేతలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ కొడి అంతయ్య, బండి జగన్ లు మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పేర్కొన్నారు.పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి తంగళ్ళపల్లి కి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్ సద్ద రోజా,నాయకులు కందుకూరి రామగౌడ్,ఒగ్గు బాలలింగం,వెంగళ రమేష్,శివ, ఉమాశంకర్,విజయ్,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందాలి

ఎం.ఈ.ఓ ఎన్. విజయ్ కుమార్

ఆత్మకూరు: ప్రభాతవార్త, మార్చి 7

విద్యార్థులు బాగా చదువుకొని దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని ఆత్మకూరు మండల విద్యాశాఖ అధికారి ఎన్. విజయ్ కుమార్ అన్నారు. శనివారం పీఎం శ్రీ అక్కంపేట ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తుమహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

సూర్యాపేట టౌన్, మార్చి 07, ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాల ఫేర్వెల్ డే వేడుకలను శనివారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ కుమార్,చైర్ పర్సన్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ తాము ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు 2023లో మహర్షి డిగ్రీ కళాశాలను తిరిగి ప్రారంభించామన్నారు. పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిదంటూ ఏమి లేదన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు.సెమిస్టర్ పరీక్షలలో 10కి 10 జీపీఏను సాధించే విద్యార్థులకు రూ.10 వేలు నగదు బహుమతిని అందజేస్తామన్నారు.యూనివర్సిటీ పరిధిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని చెప్పారు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించవద్దని అన్నారు.తాము విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ అభియాన్

ముస్తాబాద్ ప్రభాత వార్త:



భాజపా పార్టీ రాష్ట్ర ఆదేశాల మేరకు బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేయడమే లక్ష ్యంగా ప్రశిక్షణ అభియాన్ కార్యక్రమాన్ని శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సొల్లా క్రాంతి ఆధ్వర్యములో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాఅధ్యక్షులు రెడ్డబోయిన గోపి,జిల్లా ఇన్చార్జి మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు,మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ అంజాగౌడ్,ఆవునూర్ సర్పంచ్ రవి,మండల ప్రధాన కార్యదర్శి గోపి,శ్రీనివాస్ రావు,కోల కృష్ణ,మెన్గని మహేందర్,ఏళ్ళ గిరిధర్ రెడ్డి,చిగురు వెంకన్న,గూడ బాల్ రెడ్డి,పీట్ల వినయ్,అనిల్,మహేష్,దీటి సత్తయ్య,జెల్లెల్ల మల్లేశం, మీస స్వామి పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులా?

ముస్తాబాద్ ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం ఎంతవరకు సబబు అని బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ రావు అన్నారు.ఈ సందర్భంగా సురేందర్ రావు మాట్లాడుతూ సిట్ విచారణ పేరుతో వేధించడాన్ని వ్యతిరేకిస్తే పోలీసు కేసులు చేయడం సరైనది కాదని, అన్నారు.




## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండలము గూడెం గ్రామములో ముందస్తుగా మహిళా దినోత్సవ వేడుకలను అన్నపూర్ణ ఫౌండేషన్ నిర్వాహకులు కుర్ర సావిత్రి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నపూర్ణ ఫౌండేషన్ అధినేత సావిత్రి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితం అయిన ఇప్పుడు అన్ని రంగాల్లో విద్య,ఉద్యోగం,రాజకీయ రంగాల్లో ముందడుగు వేయాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా మున్సిపల్ ఛైర్మన్ జిందం కళను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమములో సర్పంచ్ తాటిపెల్లి శంకర్, ఉపసర్పంచ్ భవిత నవీన్ గ్రామ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి

ముస్తాబాద్ ప్రభాత వార్త



: ట్రాక్టర్ దూసుకెళ్లి పొలములో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామములో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పోతుగల్ గ్రామ శివారులో గల రాములవారి గుడి వెనుక ఇటుక లోడ్ ఖాళీ చేసి వస్తుండగా ట్రాక్టర్ పొలములో పడి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన నలుగురు వ్యక్తుల్లో నందు కుమార్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా, మరోకరి పరిస్థితి విషమంగా ఉంది.మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారాన్ని అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని ట్రాక్టర్ కింద పడ్డవారిని తీసి ఆసుపత్రికి తరలించారు.ఈఘటన పై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## ఉన్నత లక్ష్యసాధనకు పేదరికం అడ్డు కాదు

ధర్మసాగర్, మార్చి 7 (ప్రభాతవార్త):



ఉన్నత లక్ష్యాలను సాధించడంలో పేదరికం ఏ మాత్రం అడ్డు కాదని, పట్టుదలతో ముందుకు సాగితే విజయాన్ని సాధించవచ్చని వంశీ రెడ్డి ఫౌండేషన్ డైరెక్టర్ కె. మురళీధర్ రెడ్డి తెలిపారు. వేలేరు తెలంగాణ గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రూ.50 వేల విలువైన ఎగ్జామ్ మెటీరియల్ మరియు పోటీ పరీక్షల పుస్తకాలను గ్రంథాలయానికి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంపొందిస్తే వారు మట్టిలో మాణిక్యాలుగా వెలుగుతారని అన్నారు. పేద విద్యార్థులకు మెడికల్, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్యలో ఆర్థిక సహాయం అందించేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రౌతు అజయ్ కుమార్ అధ్యక్షత వహించగా, ధర్మసాగర్ కళాశాల ప్రిన్సిపాల్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులు అందించిన పుస్తకాలను సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. కార్యక్రమంలో వంశీ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు